# పెద్దాపురం సంస్థాన చరిత్ర



# పెద్దాపురం సంస్థాన చరిత్ర




రచన :

"జ్యోతిష్య సామ్రాట్"

దైవజ్ఞ **శ్రీ పి.గిరిరాజు సిద్ధాంతి**

ఎం.ఏ., (ఇంగ్లీషు లిటరేచర్), ఎం.ఏ., (జ్యోతిష్యం)



- Copy rights reserved with **Sri P.Giriraju Siddanthi**



- First Published by Author in 2002
- Second Publication by **Dr.P. Aravind** in 2016



ప్రస్తుత పుస్తకం "శ్రీ గిరిరాజ్ దంతవైద్యశాలలు, పెద్దాపురం" వారి సౌజన్యంతో ఉచితంగా అందించబడుతుంది. ఈ పుస్తక రచయితగా నైతిక పరమైన హక్కులు సర్వం శ్రీ పిచ్చిక గిరిరాజు సిద్ధాంతికే చెందుతాయి. ఇది చారిత్రాత్మక సంఘటనలకు పరిశోధనా రూపకం.

ముందుగా రచయిత అనుమతి పొందకుండా ఈ రచనపై ఎటువంటి వ్యాపారం కానీ, తిరిగి కొనుగోలు చేయడం, అద్దెకు ఇవ్వడం, మరేవిధమైన సర్క్యులేట్ చేయడంగానీ జరగరాదనే షరతులతో ఈ పుస్తకం ఉచితంగా ఇవ్వబడుతున్నది. ఈ పుస్తకం ప్రచురించబడిన అట్ట కాకుండా వేరే ఏవిధమైన అట్ట ఉపయోగించిగాని, వేరే విధమైన బైండింగ్ చేయడం వంటి అతిక్రమణలు జరిగినట్లయితే ఈ విషయంతో సంబంధం ఉన్న వారందరిపైన చర్యలు తీసుకొనబడతాయి. ఈ పుస్తకానికి గల కాపీ రైట్‌కి పరిమితులు లేవు. కాబట్టి ఈ ప్రచురణలోని ఏ భాగాన్ని ప్రచురించినా వేరే విధంగా వ్రాయబడిన, దాచుకున్న లేక రిట్రీవల్ సిస్టమ్ ద్వారా పరిచయం చేసినా ముందుగా కాపీరైట్స్ కలిగియున్న రచయిత అనుమతి లేకుండా రూపం మార్చి అంటే ఎలక్ట్రానిక్, మెకానికల్, ఫొటో కాపీయింగ్, రికార్డింగ్ వంటి మరేరూపంలో తీసుకొని వచ్చినా కఠిన చర్యలు తీసుకొన బడతాయి.

## 01.విషయ సూచిక

1.విషయ సూచిక ...2

2.ముందుమాట ...3

3.చరిత్రలోకి పయనం.... ...4

4.పెద్దపాత్రుడు ...7

5. శ్రీ రాజా వత్సవాయ చతుర్భుజ తిమ్మరాజు బహద్దూర్ గారు ...09

6.శ్రీ రాజా వత్సవాయ రాయ జగపతి మహారాజు బహద్దూర్ ...09

7.శ్రీ రాజా వత్సవాయ సార్వభౌమ తిమ్మ జగపతి మహారాజు బహద్దూర్ ...11

8.శ్రీ రాజా వత్సవాయ ఉద్దండరాయ జగపతి మహారాజు బహద్దూర్ ...11

09.శ్రీ రాజా వత్సవాయ కళాతిమ్మ జగపతి మహారాజు బహద్దూర్ ...11

10.విషాద ఘటన.. ...12

11.శ్రీ రాజా వత్సవాయ రాయ జగపతి మహారాజు బహద్దూర్ గారు ...14

12.శ్రీ రాజా వత్సవాయ విద్వత్ తిమ్మజగపతి మహారాజు బహద్దూర్ ...18

13.శ్రీ రాజా వత్సవాయ రాయ జగపతి మహారాజు బహద్దూర్ ...20

14.శ్రీ రాజా వత్సవాయ లక్ష్మీ నరసయమ్మ దేవీ మహారాణి బహద్దూర్ గారు ...21

15.శ్రీ రాజా వత్సవాయ బుచ్చి సీతాయమ్మ దేవీ మహారాణి బహద్దూర్ గారు ...22

16.శ్రీ రాజా వత్సవాయ బుచ్చి బంగారయమ్మ దేవీ మహారాణి బహద్దూర్ ...23

17.శ్రీ రాజా వత్సవాయ సూర్యనారాయణ జగపతి మహారాణి బహద్దూర్ ...23

18.దేవదాసీలు... ...24

19.తొమ్మిది మూరల సాయిబు ...26

20.పెద్దాపురం సంస్థానాధీలులు జయించిన యుద్ధముల పేర్లు. ...27

21.మొత్తం పరిపాలన గ్రామాలు ...27

22.శ్రీ రాజావత్సవాయ వారి వంశం ...28

23.శ్రీ రాజావత్సవాయ బుచ్చి సీతయమ్మాదేవి మహారాణీ బహద్దూర్ గారి వంశవృక్షం ...29

24.శ్రీ రాజావత్సవాయ జగపతి రాజులు ఏర్పాటు చేసిన సత్రముల వివరాలు ...30

25. శ్రీ రాజావత్సవాయ వారు అందించిన సరస్వతీ వెల్లువలు ...30

26. శ్రీ రాజా వత్సవాయ వారు దానమిచ్చిన అగ్రహారములు ...32

27.పెద్దాపురం సంస్థానాధీశులు నిర్మించిన దేవాలయాలు ...32

28. శ్రీ రాజా వత్సవాయ జగపతి రాజులు త్రవ్వించి ఏర్పాటు చేసిన చెరువులు ...33

## 02.ముందు మాట...

డా॥ అరవింద్ పిచ్చిక

చరిత్ర ఒక సమాజం యొక్క ప్రారంభాన్ని, అభివృద్ధిని, స్థిరత్వాన్ని తెలియజేస్తుంది. ఈ పెద్దాపురం సంస్థాన చరిత్ర అనే పుస్తకం 11తరాల వారసత్వాన్ని, రాజకీయ సంక్షోభాలను, ఆనాటి సమాజ స్థితిగతులను మనకు పరిచయం చేస్తుంది. 15 సంవత్సరాల పూర్వం ఎటువంటి అంతర్జాల సహాయం లేని కాలంలో ఇంతటి చారిత్రాత్మక రచన చేయుటకు, విషయ సేకరణకు రచయిత ఎంత శ్రమించారో మనం ఊహించవచ్చు. ప్రతీ పెద్దాపురం నివాసి తమ ప్రాంత చరిత్ర చరిత్రను తెలుసుకోవాలనే తపనతో రచయిత చేసిన శ్రమ మిక్కిలి అభినందనీయం. మనకు తెలియని చరిత్రకారులు మరచిన గొప్ప చారిత్రక విశేషములు తెలుసుకొనుటకు ఈ రచన ఉపకరిస్తుంది.

ఆత్మాభిమానం, ప్రతీకారం, రాజ్యకాంక్ష, నమ్మక ద్రోహం వంటి అన్ని రకముల బావోద్వేగాలకు ఆనాటి పెద్దాపురం ఏవిధంగా సాక్షిగా నిలబడిందో వివరించిన విధానం అద్భుతం. కొందరు వ్యక్తుల విలాసపూరిత జీవనం వలన ఇంత అమోఘమైన చరిత్ర మరుగునపడి పట్టణంపై బయటవారికి తప్పుడు అభిప్రాయం ఏవిధంగా ఏర్పడినదో తెలుసుకుంటే మనసుక బాధ అనిపిస్తుంది. ఒక చక్కటి చరిత్రను ముఖ్యంగా పెద్దాపురం నివాసిగా, పెద్దాపురం జనులందరికి ఉచితంగా పుస్తక రూపంలో అందించే అవకాశం నాకు లభించడం మిక్కిలి ఆనందదాయకం.

రండి...! పాండవుల మెట్ట సాక్షిగా ఈ సంస్థానాన్ని చేజిక్కుంచు కోవడానికి జరిగిన రాజకీయ కుతంత్రాలను చదవండి. ఆత్మాభిమానానికి ప్రతీకలుగా నిలిచిన పెద్దాపురం స్త్రీలను, వారి ఆత్మ బలిదానాన్ని మనసారా పొగడండి. ఒక గొప్ప చరిత్రలోకి ప్రయాణాన్ని ప్రారంభించండి...

## 03.చరిత్రలోకి పయనం....

యుగయుగాలుగా ఈ భూమండలం పై మానవజాతి ఆవిర్భవిస్తుంది. "యుగాంతరము"తో ఈ జాతి యావత్తూ నాశనమైపోతుంది. మరలా కొన్ని కోట్ల సంవత్సరాలు ఈ భూమండలంపై నిర్మాణుష్యం.....ఆ తదుపరి జలం తిరిగి చెట్లు, మొక్కలు, జీవసృష్టి ప్రారంభమవుతుంది. భగవంతుని సృష్టి పరంపరలో ఈ భూమిపై ఎన్నెన్నో యుగాలు గడుస్తున్నాయి. మానవునితో పాటు అనేక జంతుజలాలు జీవించుచున్నవి. 'మాట' 'చేష్ట' 'కదలిక' అనే మూడు గొప్ప లక్షణాలు కలిగిన మానవుడు ఈ జంతు జాలాలను, పరిసర ప్రాంతాలను తన స్వాదీనంలో ఉంచుకొంటున్నాడు. మానవుడు ఆదిమంలో ఒంటరి. ఆకలేస్తే కనిపించిన పండ్లు తినడంతో ఇతని జీవనం ప్రారంభమయినది. ఆ తదుపరి చెట్లు యొక్క కర్రని ఆయుధంగా చేసుకొని జంతువులను చంపితినడం జరిగేది. స్త్రీ పురుషులకు ఒంటిపై వస్త్రములు లేవు. భయంకరమైన ఆటవిక జీవనంలో అనేక లక్షల సంవత్సరాలు జీవించాడు. కొండ గుహలలో తలదాచుకోవడం చేసేవాడు. 'భాష'లేదు, బంధుత్వం లేదు. "తనవారు" అనేవారు లేరు. ఒంటరి పోరాటం. క్రూరమృగములతో సమానమైన జీవనం.

ఆనాటి భయంకర ఆటవిక జీవనంలో 'స్త్రీ' ఒక వింత ఆకర్షణ. ప్రకృతి రీత్యా కల్గిన శారీరక శక్తి లోపం అనే ఒకే ఒక అవలక్షణం ఆధారంగా ఆనాటి మానవుడు 'స్త్రీ'ని బలంతో చేపట్టేవాడు. బలం గలవాడి చేతులలో 'స్త్రీ' బంధింపబడేది. పూర్తి ఆటవిక జీవనం. ఆనాటి మానవుడు తన శారీరక అవసరాలను తీర్చుకోవడానికై ఈ 'స్త్రీ'ని బలవంతంగా తీసుకొని పోయేవాడు. అతని చేతులలో నుండి మరొక బలవంతుడు ఆ 'స్త్రీ'ని తీసుకొనిపోయేవాడు. ఆనాటి కాలంలో 'స్త్రీ' భయంకరమైన జీవన పరిస్థితులలో చిక్కుకొనేది. కొన్ని సంవత్సరాలకు జట్లు జట్లుగా మానవ జీవనం ఏర్పడి చవరకి 'గూడెం'గా మారినారు.

ఆ తదుపరి జంతు చర్మంతో మర్మస్థానాలు కప్పుకొనే స్థితికి మానవుడు చేరాడు. 'రాతి'ని ఆయుధంగా మార్చుకొన్నాడు. అప్పటికి అతనికి భాషలేదు. అరుపులు, కేకలు, చప్పట్లు, ఏడుపు, నవ్వులతో తన మనసులోని భావాన్ని చెప్పేవాడు. మనసులోని భావాన్ని ఎదుటివారికి చెప్పేది 'భాష'. ఆనాడు అనేక సంవత్సరాలు భాషలేని జీవితం మానవుడు గడిపాడు. జంతువులతో పోరాటాలు, స్త్రీ కారణంగా గుంపులలో పోరాటాలు జరిగేవి. 'ఆహారం' 'స్త్రీ' అనే రెండు అవసరాలు ఆనాటి మానవునికి ముఖ్యమైనవి. ఆహారాన్ని ఆయుధంతో సంపాదించినట్లే 'స్త్రీ'ని కూడా సంపాదించేవాడు. కోర్కెలు తీర్చడం, పిల్లల్ని కనడం ఆనాటి 'స్త్రీ' యొక్క ముఖ్య విధులు. ఈ స్త్రీ కారణంగా ఒక జట్టుకి, మరొక జట్టుకి మధ్య భయంకరమైన పోట్లాటలు జరిగేవి. 'స్త్రీ'ని ఎత్తుకుపోవడం ఆనాటి వ్యవస్థలో ముఖ్య భాగం. ఈ యావత్తు భూమండలంపై ఉన్న అన్ని జాతులు, అన్ని ప్రాంతాలలో కూడా "స్త్రీ" ఈ విధమైన జీవనం కల్గి ఉండేది.

కార్చిచ్చుతో మండే అడవులను చూచి 'నిప్పు' అనేదానిని రాతిని రాతితో జతచేసి సంపాదించుకొన్నాడు ఆనాటి మానవుడు. దీనితో ఈ భూమండలంపై, ఈ యుగంలో "మహాపరిణామసిద్ధాంతం" ప్రారంభమయినది.

దీనిలోని మొదటిభాగం 'అగ్ని' సృష్టించడం. ప్రతీయుగం ఈ మహాపరిణామ సిద్ధాంతం ఆదారంగా పయనిస్తుంది. ఈ సృష్టిలోని మానవజీవనంలో అనేక పరిణామాలు యుగకాలంతో పాటు ఏర్పడును. ప్రతి ఒక్క పరిణామం ఆ తదుపరి పరిణామానికి దారి తీయును. ఈ పరిణామ సిద్ధాంతానికి మించిన సృష్టి సిద్ధాంతం మరొకటి లేదు. 'పరిణామం' అంటే 'మార్పు'. అనగా ఒక క్రొత్త మార్పు... ఈ పరిణామ సిద్ధాంతం వలన యుగాంతం అయ్యేవరకు అనేక క్రొత్త-క్రొత్త పద్ధతులు మార్పులను ఈ భూమిపై మానవజాతి నిత్యం పొందును. ఈ పరిణామ సిద్ధాంతం లేకపోతే ఈ భూమిపై మానవజీవితం కొనసాగదు. సృష్టి కొనసాగబడదు. అంతవరకూ పచ్చి మాంసాన్ని ఆహారంగా తినే మానవుడు మాంసాన్ని అగ్గితో కాల్చుకుని తినడం నేర్చుకున్నాడు. అరుపులు, శబ్దాలు, ఏడుపు, నవ్వులతో "పదాలు" ఏర్పాటు చేసుకున్నాడు. అది చివరికి భావాలు చెప్పుకొనే భాషగా మారిపోయింది. దీనితో ఆనాటి మానవునికి 'భాష' అనేది ఏర్పడినది. తను పొందిన 'భాష'తో భావాల్ని ఎదుట వాడికి చెప్పుకొనే గొప్ప అభివృద్ధిని సాధించగలిగాడు.

'గూడెం' జీవనం ప్రారంభించాడు. ప్రతీ 'గూడెం'కి ఒక "నాయకుడు" ఉండేవాడు. గుంపులోని ప్రతీ వ్యక్తి "నాయకుడి" కట్టుబాటులో ఉండేవారు. ఈ విధంగా ఈ భూమిపై జీవించే మనిషి ఒక 'నాయకుడి' అధికారానికి కట్టుబడి జీవించడం ప్రారంభమయినది. 'స్త్రీ' కారణంగా జరుగుచున్న భయంకర పోరాటాలకు స్వస్తి చెప్పడానికి నాయకుల మధ్య జరిగిన ఒప్పందం "తాటిఆకు బిల్ల". ఒక పురుషుడు తనకు నచ్చిన యువతి మెడలో నారతో తాటిఆకుని గుండ్రని బిల్లగా చేసి కట్టెడివాడు. దీనితో ఆ 'స్త్రీ' ఒక మగవాని సొంతం అని యితరులు గ్రహించి ఆ 'స్త్రీ' ని విడిచిపెట్టెడివారు. అయినా సరే 'స్త్రీ' ని మరింత బంధించుటకు వివాహిత 'స్త్రీ' కాళ్ళకి నారతో తయారుచేసిన లావుపాటి కడియాలు వేసేవారు. దీనివలన ఆ 'స్త్రీ' ఎట్టి పరిస్థితులలోనూ వేగంగా నడవడం, పరిగెత్తడం చేయలేదు. ఆ విధంగా వివాహ జీవనం ప్రారంభమయినది ఆదిమ మానవునికి.

నీటితావుల వద్ద, నదీ ప్రవాహాల వద్ద మానవ జీవనం సాగేది. గుంపు జీవితంలోంచి వివాహ జీవనం అనగా గృహ జీవనం ప్రారంభమయినది. మరణించిన వ్యక్తి దేహాన్ని , ఆ స్థలాన్ని విడిచి వెళ్ళి పోయేవారు. కొంత కాలం తరువాత ఆ వ్యక్తి రాడని తెలుసుకొని అతను ఉపయోగించిన వస్తువులన్ని అతని వద్ద ఉంచి భూమిలో పాతిపెట్టి ఖననం చేసెడివారు. ఇలా అనేక మార్పులు చోటు చేసుకొన్నాయి. ప్రతీ గుంపు నాయకుడు తనదైన సొంత ప్రాంతంలో తన అధికారం చెలాయించెడివాడు. ఆ విధంగా ప్రాంతాల వారిగా నాయకత్వాలు ఏర్పడినాయి. వివిధ గుంపుల మధ్య వివాహాలు జరిగెడివి. 'స్త్రీ' ని వివాహం చేసుకొనుటకు దేహబల పరీక్షలు, జంతువులతో యుద్ధం జరిగేది. పోటీలో నెగ్గిన వారికి 'స్త్రీ'ని ఇచ్చెడివారు. వివాహంతో రెండు గుంపుల మధ్య సఖ్యత, బంధం ఏర్పడేది. ఉమ్మడిసొత్తుగా భావించే స్థితి నుండి 'స్త్రీ' వివాహ పరిధిలోకి అడుగు పెట్టినది. దీనితో 'స్త్రీ' జీవితంలో సంతోషకరమైన మార్పు ప్రారంభమయినది. గుంపు యొక్క పెద్ద పేరుతో ఆ గుంపు జీవించెడివారు. ఈ గుంపు నాయకులు వారి యొక్క శక్తి కొలదీ అందుబాటులో ఉన్న కొంత ప్రాంతాన్ని స్వాధీనం చేసుకొనెడివారు ఆ ప్రాంతం అంతా ఆ నాయకుడి సొంతం, అది అతని రాజ్యం... ఒకరి రాజ్యాన్ని

మరొకరు సొంతం చేసుకొనుటకు తరుచూ వీళ్ళ మధ్య పోరాటాలు జరిగేవి.

ఈ భారతదేశంలో జన్మించి ఇక్కడి కొండ ప్రాంతాలు, నదీ పరివాహక ప్రాంతాలు, మైదానాలలో జీవించెడివారు అంతా ద్రవిడ జాతీయులు.. ద్రవిడజాతి ఆవిర్భావం ఈ భారతదేశంలొ జరిగినది. ఈ ద్రావిడలు ప్రకృతిని దైవంగా భావించి పూజించెడివారు. ప్రకృతిలోని భాగాలయిన చెట్లను పూజించెడివారు. ఈ ద్రావిడుల సిద్ధాంతాలన్నీ ప్రకృతిలోంచి ఆవిర్భవించినవి. హిందూ మతం యొక్క మూలధారం ధర్మం. ప్రకృతిలో ఈ ద్రావిడులు చూచిన శక్తులను వారి కంటికి గోచరించిన రూపాలతో విగ్రహాలను తయారుచేసి పవిత్రమైన స్థలాలలో ప్రతిష్ఠించి పూజించెడివారు. ఆ పవిత్ర స్థలాలే దేవాలయాలు. తనను సృష్టించి, జీవితాన్ని ఇచ్చి రక్షిస్తున్న పరమాత్మకు కృతజ్ఞత తెల్పుకొనుటయే ఈ 'విగ్రహారాధన' మరియు 'అర్చణ'. కృతజ్ఞత లేని వాడు మృగం కంటే హీనం... ఈ సృష్టి అందులోని సమస్తం ఈ భగవంతునిదే. దైవం పై తనకు గల ప్రేమను ద్రవిడుడు అనేక రకములుగా వ్యక్తపరిచేవాడు.

ఈ ప్రపంచంలో మరో జాతి పేరు 'ఆర్యులు' వీరు తెలుపు, ఎరుపు ఛాయకల్గిన పొడుగువీరులు. ఈ జాతి భూగోళం యొక్క ఉత్తర ప్రాంతాలలో ఆవిర్భావం జరిగినది. భయంకరమైన మంచులో కప్పబడిన ప్రాంతాలు అయినందున వీరు తెలుపు, ఎరుపు ఛాయతో ఉండేవారు. సూర్యకిరణాలు ఈ ప్రాంతంలో పడేవికావు. కానీ భారతదేశంలో సూర్యకిరణాలు అధికంగా పడటం వలన యిక్కడి ద్రవిడ జాతీయులు ఛామనఛాయ లేదా నలుపు రంగును కల్గి ఉండేవారు. అతి తక్కువ మంది తెలుపు వర్ణం కలిగి ఉండేవారు. ఈ ఆర్యులు తమ జన్మస్థానం అధికంగా మంచుతో కప్పబడి ఉండటం వలన ఆహార అన్వేషణ మరియు క్రొత్త ప్రాంతాలలో జీవనం ఏర్పాటు చేసుకోవడం కోసం తమ జన్మ స్థానమైన ఉత్తర ధృవం నుండి నూతన ప్రాంత అన్వేషణకు బయలుదేరిరి. వీరు నదీ ప్రాంతాల వెంబడి పయనించారు. కొంతమంది యూరప్‌లోని పలు ప్రాంతాలకు వలస వెళ్ళిపోయారు.

కొంత మంది నల్లసముద్రం దాటి అవతల ప్రాంతాలకు వలస వెళ్ళిపోయారు. కొంతమంది నల్లసముద్రమునకు ఇవతల గల టర్కీ, పర్షియా, పాకిస్థాన్ మీదుగా ప్రయాణించి 'సింధూనది' వెంబడి భారతదేశంలోని శ్రీనగర్ అటు నుండి ఫిరోజ్‌పూర్, అహ్మదాబాదు చేరుకున్నారు. భారతదేశంలోని ఉత్తర భాగాలలోకి ప్రవేశించిన ఆర్యులతో అక్కడి స్థానికులైన ద్రవిడులు పోరాటం చేసారు. ఆర్యుల తెలివికి వెరచి భారతదేశంలోని లోతట్టు ప్రాంతాలయిన బీహార్, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, కటక్ మున్నగు ప్రాంతాలకుపోయి స్థిరపడినవారు ద్రావిడ జాతీయులు.

ఆర్యులు ఈ భారతదేశంలోకి ప్రవేశించేసరికి భారతదేశంలోని ద్రావిడులు తమదైన గొప్ప సంస్కృతి–ఆచారాలు, మతవ్యవస్థ కలిగిఉన్నారు. ఈ ద్రావిడులు ఏర్పరుచుకొన్న 'దైవారాధన' దేవాలయాలు మరియు అప్పటికే ద్రావిడులు కనుగొన్న సంస్కృతి భాష ఆర్యులను అమితంగా ఆకర్షించుకొన్నది అంతే కాకుండా ఈ

ద్రావిడులు చెట్లను ప్రత్యేకమైన శక్తులుగా కొలుస్తూ చెట్ల నారలతో బట్టలు అల్లడం ప్రారంభించారు. మహాపరిణామ సిద్ధాంతంలో ఇది ఒక భాగం. అంతవరకూ జంతు చర్మాలతో మర్మస్థానాలను కప్పుకొనే మానవుడు నారతో అల్లిన బట్టను శరీరంపై కట్టుకొనే పద్ధతిని చేపట్టాడు. ఆ తదుపరి కాలంలో ఆ నారబట్ట ప్రత్తిదూదె సాయంతో నేత బట్టగా మారింది. నారబట్ట, భగవంతుని ఆరాధన, సంస్కృతభాష ఆచార వ్యవహారాలలో తమ కంటే ముందు ఉన్న ఈ ద్రవిడ జాతిని చూచి ఆర్యులు ఆకర్షితులైరి. ఆర్యులు ద్రవిడులతో పోరాటాలు మానివేసి సఖ్యత చేసుకొన్నారు. ఆర్యులు, ద్రావిడులు కలిసి "హైందవజాతి"గా భారతభూమిపై ఆవిర్భవించారు.

ఈ విధంగా భారతదేశంలోకి ప్రవేశించిన ఆర్యులలో ముఖ్యంగా మూడు వర్ణములు కలవు. ఒక వర్గం వారు పండితులు అనగా మేధావులు. రెండవ వర్గం వారు వ్యాపారులు లేక వ్యవసాయదారులు. మూడవ వర్గం వారు క్షత్రియులు. ఈ క్షత్రియులలో కూడా వారి వారి శక్తి బట్టి వివిధ శాఖలు ఏర్పడినవి. సూర్యుని అంశతో జన్మించిన క్షత్రియులను సూర్యవంశ క్షత్రియులందురు. ఈ సూర్యవంశ క్షత్రియులే "శ్రీ వత్సవాయ" వారు. వీరిది వశిష్ఠ గోత్రం, వీరి మూలపురుషుడు ఇక్ష్వాక మహారాజు. సాక్షాత్తు శ్రీరామచంద్రుడు ఈ సూర్యవంశంలోనే జన్మించాడు. ధైర్యం, సాహసం, ధర్మం, న్యాయం, దైవారాధన అనే ఈ అయిదు ముఖ్యలక్షణాలు అధికంగా కల్గినవారు ఈ వత్సవాయ క్షత్రియులు...ఈ వత్సవాయ క్షత్రియులు గంగానదీ ముకద్వారం నుండి బయలుదేరి ఉత్తరప్రదేశ్‌లోని గోదావరి నదీ ప్రాంతాలను చేరినారు. రాజ్యస్థాపనకు, రాజ్యపాలనకు విపరీతమైన ప్రయత్నాలు చేయడం ప్రారంభించారు.

## 04.పెద్దపాత్రుడు

క్రీ.శ 1450 ప్రాంతంలో పెద్దాపురాన్ని ముఖ్యకేంద్రంగా చేసుకొని పెద్దపాత్రుడు అనే రాజు పాలించెడివాడు. ఈయన ప్రస్తుతం ఉన్న పెద్దాపుర పట్టణానికి ఉత్తర వాయువ్యంలో ఒక బ్రహ్మాండమయిన కోటని నిర్మించెను. ఈ కోటలోపలి విస్తీర్ణం 38 ఎకరాలు. 18 బురుజులతో ఈ కోటని నిర్మించాడు. ఈ పెద్దపాత్రుని ఆధీనంలో 18 పరగణాలు కలవు. ఈ 18 పరిగణాలకు గుర్తుగా 18 బురుజులను కోట గోడలకి అమర్చి విశాలమైన భవంతులతో నిర్మించెను. ఒక్కొక్క బురుజు గోడపై నుండి గుర్రపు బండి సైతం సునాయాసంగా ప్రయాణం చేయగలిగేంత వెడల్పుని ఏర్పాటు చేసెను. ఈ కోటకి ఉత్తర దిక్కున సహజసిద్ధమైన కొండలు గలవు. అదే విధంగా పడమర కొండలు గలవు. ఉత్తర వాయువ్యంలో అతిపెద్ద నీటి చెరువు కలదు. ఈ కోటలో సుందరమైన రాజ భవనాలను లక్కతో నిర్మించెను. భవంతులలోని నేల భాగం సున్నం పాలు కలిపి "పాలగచ్చు" చేయబడినవి. కోట లోపలి దక్షిణ భాగంలో ఈ రాజభవనాలు నిర్మింపబడెను. ఈ కోటకి దక్షిణ దిక్కుగా చిన్న "హవేళి"ని 7 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసెను. ఇప్పటికీ ఈ హవేళిలో శ్రీ రాజా వత్సవాయ బుచ్చి సీతాయమ్మ గారి వారసులు నివసిస్తున్నారు. చిన్న హవేళిలో దక్షిణ దిక్కుగా సుందరమైన రెండు అంతస్తుల భవనం కలదు. ఈ చిన్న హవేళీ యొక్క ముఖద్వారం తూర్పు ఈశాన్యం వైపు కలదు. చిన్న హవేళి విస్తీర్ణం 7 ఎకరాలు. పెద్ద హవేళి విస్తీర్ణం 9

ఎకరాలు. రెండంతస్తుల విశాల భవనాలు, రాజమందిరం, సభా ప్రాంగణములతోఈ సుందర భవన సముదాయాలు ఒక "పెద్ద పురము" వలె కన్పించినవి. దీనిని నిర్మించిన పెద్దపాత్రుడు పేరుపై పెద్దాపురంగా ప్రజలు పిలవటం ప్రారంభించారు.

పెద్దాపురాన్ని పెద్దపాత్రుడు, అతని వంశీయులు క్రీ.శ. 1813 వరకూ పాలించిరి. ఈ కోటకి ఉత్తర ఈశాన్యంలో ఏరు ఉన్నది. ఈ ఏటి యొక్క నీరు ఈ పురము వారి యొక్క దాహార్తిని తీర్చేది. ప్రస్తుతం ఉన్న పెద్దాపురం పట్టణం ఈ కోటకి దక్షిణ ఆగ్నేయదిశగా ఉన్నది. ఆనాడు ఈ పట్టణం అంతా "పుంత" లేదా మైదాన ప్రాంతం కనుకనే ప్రస్తుతం ఉన్న ఈశ్వరాలయం ఆనాటి ఊరికి బయట నిర్మింపబడినది. ఈ కోట గోడ ఎత్తు సుమారు 18 అడుగులు. అద్భుతమైన జిగురుమట్టితో కోట గోడల నిర్మాణం జరిగినది. ఈ పెద్దపాత్రుడు ప్రజలకు అత్యంత సంతోషకరమయిన పాలన యిచ్చేవాడు.పెద్దాపురానికి సమీపంలో గల అడవులలోని కోయదొరలతో తరచూ పోరాటాలు జరిగేవి. శత్రువుల ఆకస్మిక దాడుల నుండి రక్షించుకొని పాలన చేయు ఉద్దేశ్యతోనే అతి పెద్ద కోటను నిర్మించవలసిన ఆవశ్యకత ఏర్పడింది. మన్యపు దొరలు, రెడ్డి కులస్తులు, తురుష్కులు మొదలగువారితో పెద్దపాత్రుడు పోరాటం చేసెడివాడు.

కోట నిర్మాణంలో "నైసర్గిక వాస్తు" లోపం వలన ఈ కోట అనేకుల చేతులు మారి, అందులో నివశించి పాలన చేసిన వారిని కష్టాల పాలు చేసినది. ఈ కోట యొక్క ఉత్తర వాయువ్యంలో అతి పెద్ద చెరువు, ఉత్తరంలో కొండలు, దక్షిణంలో ఆగ్నేయపు మూల కొండ ఉండటం వలన కోటకి నైసర్గిక వాస్తు లోపం జరిగినది. ఉత్తరానికి అధిపతి బుధుడు. ఈ కుభేర స్థానంలో ఎత్తయిన కొండలు ఉండుట జరిగింది. తత్ఫలితంగా ఈ కోట అనేక సందర్భములలో ధన లోపములకు గుర్రై చివరికి ఆంగ్లేయులచే వేలం వేయబడినది. కుభేర స్థానం లోపిస్తే ఎంతటివారైనా ఆర్థికంగా బాధపడుట తప్పదు. గ్రహబలం బాగున్నపుడు వాస్తు ఏమీ చేయలేదు. దశలోపం జరిగినపుడు వాస్తు శక్తి మీద పడును. కానీ జాతక చక్రంలో ఒకే దశ జీవితాంతం ఉండదు కదా!

క్రీ.శ.1450లో పెద్దపాత్రుడు నిర్మించిన కోటలో పెద్దపాత్రుడు పాలన చేయుచుండగా 1475 ప్రాంతంలో రెడ్డి రాజులు ఈ కోటని చేపట్టిరి. ఆ తదుపరి 1520లో పద్మనాయకులు చేపట్టిరి. ఆ తదుపరి, ఈ కోటని నవాబులు చేపట్టినారు. గోదావరీ నదీ ప్రాంతములో నివాసము ఏర్పరచుకొన్న వత్సవాయి క్షత్రియులలో శ్రీ వత్సవాయ చతుర్భుజ తిమ్మరాజు గారు ఈ పెద్దాపురం కోటని జయించాలని తన వంశీయులను కూడగట్టుకొని అధికమైన సైన్యంతో కోటపై దండెత్తి నవాబులను పారద్రోలి కోటని స్వాధీనం చేసుకొనెను. ఈ చారిత్రాత్మక సంఘటన క్రీ.శ.1555లో జరిగినది. ఈ పెద్దాపురం కోట ఆనాటి నుండి శ్రీ రాజా వత్సవాయ క్షత్రీయుల వశమైనది. నైజాం నవాబు యొక్క ఏలూరు ప్రతినిధి అయిన దిలావర్ ఖాన్ సమక్షంలో రాజీ జరిగినది. రాజవత్సవాయ చతుర్భుజ తిమ్మరాజు గారు మహ్మదీయ నవాబుకి కప్పము కట్టడం ప్రారంభించారు. నాటి నుండి పెద్దాపురం సంస్థానం శ్రీ వత్సవాయ వారి సొత్తు అయినది.

## ౦౫. శ్రీ రాజా వత్సవాయ చతుర్భుజ తిమ్మరాజు బహద్దూర్

(కాలం : క్రీ.శ. 1555-1607)

పెద్దాపురం సంస్థానానికి మూలపురుషుడు ఈ రాజా వత్సవాయ చతుర్భుజ తిమ్మరాజు బహుద్దూరు గారు. వీరు అత్యంతపరాక్రమవంతుడు. ఇతని పరాక్రమాన్ని మెచ్చి శ్రీకాకుళాన్ని పాలించుచున్న షేర్‌మహమ్మద్‌ఖాన్ తన ఖడ్గాన్ని బహుమతిగా పంపెను. ఈ రాజు గారు ఎంతటి పరాక్రమవంతుడో అంతటి ధర్మగుణం, న్యాయగుణం కల్గినవారు. వీరికి చతుర్భుజ అనే బిరుదు గలదు. వీరి అద్భుత భుజపరాక్రమములకు వీరికి ఈ బిరుదు ఇవ్వబడినది. వీరు తమ కోటలోని 18 బురుజులలో ఒక దానిలో నృసింహ స్వామిని ప్రతిష్టించెను. వీరి తండ్రి గారి పేరు పేరరాజు గారు. తల్లి గారి పేరు నాగమాంబ గారు.

వీరి పరాక్రమం గుర్తించి మహమ్మదీయ రాజులు వీరితో స్నేహం చేసిరి. ఖసింకోట రాజైన ముకుంద రాజుని ఈ చతుర్భుజ తిమ్మరాజు గారు ఓడించి ఎరజెర్లవాక యుద్ధంలో విజయం పొందిరి. ఈ ప్రాంతం గోకవరమునకు సమీపాన ఉంది.వీరికి 'వేట' అనిన మిక్కిలి ప్రీతి. ఒకసారి వీరు వేటకు వెళ్ళి రాత్రి సమయమయి ఆకలితొ చెంతనున్న ఒక ఇంటికి వెళ్ళగా ఆ ఇంటి ఇల్లాలు మహరాజు గార్కి తను వండుకొన్న అంబలి వేసి ఆకలి తీర్చినది. ఆ తదుపరి వేట నుండి తిరిగి వచ్చిన మహారాజు వారు తన పరివారమును పంపి ఆ ఇల్లాలిని, ఆమె భర్తని పెద్దాపురం రాజసౌధానికి ఆహ్వానించి వారిని సత్కరించి వారిక ఓ గ్రామాన్ని బహుమతిగా ఇచ్చెరి. దీనినే "అంబిక పల్లి అగ్రహారం"మందురు.

ఈ రాజు గారి కొలువులో పోలాప్రగడ సూరన్న మంత్రిగా ఉండేవారు. శ్రీ తిమ్మరాజు బహద్దూరు వారికి నృసింహస్వామిపై భక్తి అధికం. ఈ రాజు గారు అనేక అగ్రహారాలను దానమిచ్చిరి. పండితులను గౌరవించిరి. వీరి కాలమున ప్రజలు వ్యవసాయ ఆధారిత జీవనం, వృత్తి జీవనం గడిపెడివారు. రాజమండ్రిని ఓడించిన రఫత్‌ఖానేని ఈ చతుర్భుజ తిమ్మరాజు గారు రెండు సార్లు ఓడించినారు. వీరు నాలుగు పరగణాలను పాలించిరి. 1) మొల్లేరు 2) కిమ్మూరు 3) చాగల్నాడు 4) బిక్కవోలు. శ్రీ రాజా వత్సవాయ చతుర్భుజ తిమ్మరాజు గారికి ముగ్గురు కుమారులు. వారు శ్రీ రాయజగపతి, గోపాలరాజు, రామచంద్రరాజు.

## ౦౬.శ్రీ రాజా వత్సవాయ రాయ జగపతి మహారాజ బహద్దూర్

(కాలం : క్రీ.శ. 1607-1649)

శ్రీ వత్సవాయ చతుర్భుజ తిమ్మరాజు గారి అనంతరం వారి ముగ్గురి కొడుకులలో జ్యేష్ఠుడైన శ్రీ రాజా వత్సవాయ శ్రీ రాయ జగపతి మహారాజు బహద్దూరు గారు సింహాసనం అధిష్టించిరి. వీరు రాజ్యమును పెంపు చేసిరి. వీరి పాలనలో రెండు పరిగణాలు పెరిగినవి. వీరి కాలంలో 1) పిఠాపురం 2) కిమ్మూరు 3) బిక్కవోలు 4) తుని 5) కొఠాము 6) మొల్లేరు. రాయజగపతి రాజు గారు మన్య ప్రాంతమును అదుపు చేసెను.

రాఘవరాజు అనునతను రాజవొమ్మంగి ప్రాంతములోకి ప్రవేశించి, ఆ ప్రాంతముపై అధికారము చేజిక్కించుకొనెను. దీనికి రాఘవరాజు సీమ అని పేరు. ఈ ప్రాంతం పెద్దాపురంకు ఉత్తర వాయువ్య భాగం. అక్కడ సహజ సిద్ధమైన కొండలు అధికంగా కలవు. ఈ కొండ ప్రాంతములలోని గ్రామముల నుండి ఈ రాఘవరాజు ధనము వసూలు చేసెడివారు. ఇతన్ని మన్నంరాజు అనెడివారు. ఇది మన్య ప్రాంతం అవ్వడం వలన మన్నెంరాజు నామం ఖాయమైనది. ఈ రాఘవరాజు కుమారుడు బల్ రాఘవరాజు. ఇతను తన పాలనలో ఎవరిని లెక్క చేయకుండెను. బల్ రాఘవరాజుని జయించుటకు గోలుకొండ నవాబుగా ఉన్న షేరు మహ్మద్‌ఖాన్ చాలామార్లు ప్రయత్నించి విఫలుడయ్యెను.

షేరు మహ్మద్‌ఖాన్ మన రాయజగపతి రాజు గార్ని ప్రోత్సహించిరి. శ్రీ రాయ జగపతి రాజు గారు తన సైన్యంతో ఈ బల్ రాఘవరాజుని ఓడించెను. ఆ తదుపరి ఆ బల్ రాఘవరాజు ప్రతీ సంవత్సరము పెద్దాపురం సంస్థానానికి ధనము చెల్లించుటకు ఒప్పందం ఏర్పాటు చేయబడెను. బల్ రాఘవరాజు కుమారుడు మల్ రాఘవరాజు. ఇతడు పెద్దాపురం సంస్థానానికి కప్పము కట్టి కొంత కాలమునకు ఆపివేసెను. అంతట శ్రీ రాయజగపతి మహారాజు గారు ఆ మన్నెంపై యుద్ధంనకు పోయి మల్ రాఘవరాజుని ఓడించి అతని స్థావరాలను స్వాధీనపరచుకొనెను. అతడు పెద్దాపురం సంస్థానంతో సంధి చేసుకుని ప్రతీ సంవత్సరము 1000 వరహాలు చెల్లించుటకు నిర్ణయమైనది. ఈ ఒప్పందాన్ని రాఘవరాజు సన్నిహితుడైన పోత్రాఘవరాజు గారు కుదుర్చుకొనిరి. ఆ తదుపరి వీరి కుమారుడు శరభరాఘవ రాజు గారు పాలించెను. వీరు పెద్దాపురం సంస్థానాధీశుల పట్ల భక్తి శ్రద్దలతో వ్యవహరించిరి.

ఈ సీమను స్వాధీనం చేసుకొన్న తరువాత శ్రీ రాయజగపతి వారు రౌతులపూడిలోనూ, అన్నవరంలోనూ, కోటలు కట్టించి అందులో సైన్యమును ఉంచిరి. శరభరాఘవ రాజు అనంతరం అతని వద్ద మంత్రిగా ఉండిన నెనముల బాపన్నదొర, సేనాని బొగ్గుల గన్నెంరెడ్డి దొర శ్రీ రాయ జగపతి గారిని ఆశ్రయించగా, ఆ మన్నె సీమను మూడు భాగములుగా చేసి రెండు భాగములు బాపన్న దొరకి, ఒక భాగం గన్నెం రెడ్డి దొరకి ఇచ్చినారు. బాపన్నదొర తన సీమకి తోటపల్లిని రాజధానిగా చేసుకొనినాడు. గన్నెంరెడ్డి దొర జడ్డంగిని రాజధానిగా చేసుకొనెను. ఈ విధంగా శ్రీ చతుర్భుజ తిమ్మరాజు గారి కుమారుడు అయిన శ్రీ రాయ జగపతి గారి కాలమున జరిగినది. వీరు రంపచోడవరంనకు సమీపమున గల అమ్మయ్యగట్టు ప్రాంతాలను స్వాధీన పరచుకొనిరి. “జగపతి” అను బిరుదు ఈ రాయ జగపతి వారి కాలమునే శ్రీ వత్సవాయ వంశమునకు వచ్చినది. వీరినే మొదటి రాయపరాజు గారని అందురు. వీరికి గండరగండడు, జగదేకవీరుడు అను బిరుదులు కలవు. మరియూ వీరికి రాజాధిరాజు అను బిరుదు కలదు. శ్రీ రాయ జగపతి గారి భార్య పేరు సూరమాంబ గారు. శ్రీ రాయ జగపతి రాజు గారికి తిమ్మరాజు, బలభద్రరాజు అను యిద్దరు కుమారులు కలరు. శ్రీ రాయ జగపతి గారు తన 75వ యేట అనగా క్రీ.శ.1649లో స్వర్గస్థులైరి.

## 07.శ్రీ రాజా వత్సవాయ సార్వభౌమ తిమ్మ జగపతి మహారాజ బహద్దూర్

(కాలం : క్రీ.శ. 1649-1688)

శ్రీ రాజా వత్సవాయ రాయ జగపతి మహారాజు గారి ప్రధమ కుమారుడు తిమ్మ జగపతి గారు. వీరు తమ 31వ యేట పట్టాభిషక్తులైరి. ఈ తిమ్మ జగపతి అత్యంత ధైర్యశాలి. సాహసవంతులు. శ్రీ సార్వభౌమ తిమ్మజగపతి రాజు గారు యుద్ధమున 1) పాచి పెంట 2) ఆంధ్ర 3) చెముడు 4) కురుపాం 5) మేరంగి 6) రామభద్రపురం 7) పొరాము 8) కోడూరు 9) బొండపల్లి 10) కాలహుండి 11) పాలకొండ పదకొండు సంస్థానాలను సంపాదించుకొనిరి.

ఈ కాలమున పిఠాపురం సంస్థానమును "రావు" వంశీయులు పాలించుచుండిరి. వీరు పెద్దాపురం సంస్థానం వారికి అనుకూలురై వ్యవహరించుచుండిరి. శ్రీ సార్వభౌమ శ్రీ తిమ్మ జగపతి గారు దండయాత్రలకు వెళ్లినపుడు ఈ పిఠాపురం "రావు" వంశీయులు తమ సైన్యంతో సాయంగా వెళ్ళిరి. ఆ తదుపరి పిఠాపురం పాలకుల భార్యఅగు శ్రీమతి రమణయ్య గారికి సామర్లకోట వద్ద గల భీమవరమును పసుపూ కుంకుమలుగా ఈ సార్వభౌమ తిమ్మజగపతి గారు యిచ్చిరి. ఈ రాజు గారికి సంతానం లేదు. ఈ తిమ్మరాజు గారు తమ 70వ యేట స్వర్గస్తులైరి.

## 08.శ్రీ రాజా వత్సవాయ ఉద్దండరాయ జగపతి మహారాజ బహద్దూర్

(కాలం : క్రీ.శ. 1688-1714)

శ్రీ తిమ్మ జగపతి మహారాజు గారికి సంతానం లేకపోవుటచే వారి సోదరుడగు బలభద్ర రాజు గారి కుమారుడు అయిన ఉద్దండ రాయ జగపతి గారిని క్రీ.శ. 1688లో పెద్దాపురం సంస్థానానికి పట్టాభిషక్తులుని చేసిరి. వీరి సతీమణి శ్రీ గొట్టుముక్కల భగన్రాజు గారి కుమార్తె అయిన రాగవమ్మ గారు. వీరికి తిమ్మరాజు, బలభద్రరాజు, సూరపరాజు, అను ముగ్గురు కుమారులు కలరు. ఈ ఉద్దండ రాయ జగపతి గారి పాలనాకాలంలోనే మొగలుల చివరి రాజైన ఔరంగజేబు మరణించెను. ఇతని మరణంతో అతని కుమారులు దుర్భలగుట వలన మొగలు సామ్రాజ్యం భారత ఖండంలో పతనమయ్యెను. అంతవరకూ హైదరాబాద్‌లో ఔరంగజేబు ప్రతినిధిగా ఉన్నదక్కను సుబేదారు స్వతంత్రం ప్రకటించుకొనెను. ఇతనే నైజామ్ అను పేరున పిలవబడెను. నాటి నుండి నిజాం పాలన ప్రారంభమయ్యెను. శ్రీ ఉద్దండ రాయ జగపతి గారి పినతల్లి భర్తగారే పర్లాకిమిడి సంస్థానాధీశులుగా ఉన్న సీతారామ చంద్రరాజు గారు.

## 09.శ్రీ రాజా వత్సవాయ కళాతిమ్మ జగపతి మహారాజ బహద్దూర్

(కాలం : క్రీ.శ. 1714-1734)

ఉద్దండ రాయ జగపతి మరణాంతరం వారి కుమారులలో జ్యేష్ఠ కుమారుడు కళా తిమ్మ జగపతి సంస్థానాన్ని అధిష్టించెను. వీరు అతి చిన్న వయస్సులో పట్టాభిషిక్తుడైనందున వీరికి యుక్త వయస్సు వచ్చు వరకూ వీరి తల్లిగారైన రాగవమ్మగారు పాలించిరి. అతి చిన్న వయస్సులోనే ఈ కళాతిమ్మ జగపతి మహారాజు గారికి వివాహం

చేసిరి. వీరికి ఒక పుత్రుడు జన్మించగా ఆ పుత్రునికి శ్రీ వత్సవాయ రాయజగపతి మహారాజు బహద్దూర్ గారని పేరు నిర్ణయించిరి. తల్లిగారైన రాగవమ్మ గారి సలహాతో శ్రీ రాజా వత్సవాయి కళాతిమ్మ జగపతి మహారాజు బహద్దూర్ గారు పెద్దాపురం సంస్థానమును పాలించుచుండిరి. ధన కనక ఏనుగు వాహనములతో ఈ పెద్దాపురం సంస్థానం కుభేరుడి సంపదని మించి ఉన్నది.

## 10.విషాద ఘటన..

స్వతంత్రత ప్రకటించుకొన్న నిజాం ప్రభువు తన ప్రాంతాలయిన రాజమండ్రి, శ్రీకాకుళం, సర్కారులకు తన ప్రతినిధిగా అన్వరుద్దీన్‌ను నియమించెను. ఈ అన్వరుద్దీన్ తనకు రావలసిన బాకీ కప్పములను వసూలు చేయుటకు రుస్తుంఖాన్‌ని వినియోగించెడివాడు. ఈ రుస్తుంఖాన్‌కు పెద్దాపురం సంస్థానాన్ని ఆక్రమించ వలెననే ఆశ కలిగింది.

ఇతడు రాజమండ్రికి వస్తున్నప్పుడు ఇతడిని నిరోధించుటకు మొగల్తూరు సంస్థానం తాలూకు కలిదిండి వారి తరుపున రామరాజు గారును, నూజివీడు సంస్థానీకుల తరుపున సుబ్బన్నగారు తమ తమ సైన్యములతో ఈ రుస్తుంఖాన్‌తో యుద్ధం చేసి ఓడిపోయిరి. తదుపరి వారు పెద్దాపుర సంస్థానం మరియు పిఠాపురం సంస్థానం సహాయంతో ఈ రుస్తుంఖాన్‌తో పోరాడి రెండవ పర్యం కూడా ఓడిపోయిరి. తనను ఓడింప ప్రయత్నించిన వారికి పెద్దాపురం సంస్థానం వారు సహాయపడినారనే భావన రుస్తుంఖాన్‌కి ఏర్పడినది. ఇతనికి నూరుద్దీన్ హుస్సేన్ అను కుమారుడు కలడు.

రుస్తుంఖాన్ పెద్దాపురమునకు పశ్చిమదిక్కున ఉండిన పాండవులమెట్ట అను స్థలమునకు వచ్చెను. అక్కడ మెట్ట పైభాగంలో విశ్రాంతి డేరాలను ఏర్పాటు చేసికొని తన కుమారుడైన నూరుద్దీన్ హుస్సేన్‌ఖాన్‌తో కోటలోకి వర్తమానం పంపెను. కోట యొక్క రక్షణకు సంబంధించు వ్యవహారములో తను తన ప్రభువు ఆజ్ఞ మీద వచ్చినట్లు, ఆ వ్యవహారము మాట్లాడుటకు ముగ్గురు కుమారులను తనని కలుసుకొనమని కబురు చేసెను. ఈ రుస్తుంఖాను నీచుడనే సంగతి తెలియని రాగవమ్మ గారు తన ముగ్గురు కుమారులను కొద్దిపాటి సిబ్బందితో పాండవుల మెట్టపైకి పంపిరి. ఈ రాకుమారుల రాకని గ్రహించిన రుస్తుంఖాన్ విషపు నవ్వుని ప్రదర్శిస్తూ ఆహ్వానించి తన విశ్రాంతి డేరా లోపలికి తీసుకొని వెళ్ళి, వెనువెంటనే తన ఖడ్గము తీసి ముగ్గురిని నరికి వేసెను. ఈ చర్యని ఊహించని సిబ్బంది పారిపోయి కోటకి వచ్చి హత్యావార్తని రాగవమ్మ గారికి తెలిపిరి. నూరుద్దీన్ హుస్సేన్ ఈ చర్యని నిరసించెను. తన తండ్రి తనచేత కోటలోకి కబురు పంపగా, ఆ ముగ్గురు రాకుమారులు తనను నమ్మి వస్తే, వారిని తన యెదుటే తన తండ్రి నరికి చంపడం చూసి నిర్ఘాంత పోయెను. మిక్కిలి బాధపడెను.

తన ముగ్గురు కుమారులు హత్య చేయబడినారని తెలిసిన వెంటనే తన మనుమడు కళాతిమ్మ జగపతి, ఏకైక వారసుడు అయిన చి॥ శ్రీవత్సవాయ రాయ జగపతి మహారాజు బహద్దూర్‌ని తన సోదరి, విజయ నగర పాలకుడు అయిన విజయరామరాజు భార్య అయిన చంద్రయమ్మ దేవి వద్దకి రహస్యంగా పంపవలెనని

నిర్ణయించుకొనెను. కోటలో ఉంటున్న బ్రహ్మణోత్తముని భార్య, విధవ స్త్రీ అయిన "కొంపెల్ల లక్ష్మి"ని పిలచి తన మనుమడిని విజయనగరంలో ఉన్న తన సోదరి చంద్రయమ్మ దేవి వద్దకు చేర్చమని చెప్పి కేవలం ఒక సంవత్సరం లోపు వయస్సు కలిగిన తన కుమారుడిని మనసారా ముద్దాడి, ఆఖరి చూపు చూచుకొని లక్ష్మిని కోట ముఖద్వారం దాటించి కోట ద్వారాలు మూసివేసిరి.

ఈ నీచుల బారిన పడటం క్షత్రియ ధర్మం కాదని భావించిన ఈ రాజకాంతలందరూ శ్రీ రాఘవమ్మ గారి సలహా మేరకు రాగవమ్మ గారితో సహా యుద్ధఫిరంగులలో ఉపయోగించే ప్రేలుడుమందు గదిలోకి ప్రవేశించిరి. ఈ రాచ 'స్త్రీ'లు కోటలో నమ్మకస్తంగా పనిచేస్తున్న సేవకుడైన "చల్లా పెద్ద" అను నతనిని పిలిచి ఆ ప్రేలుడుమందు గదికి నిప్పు పెట్టుమని చెప్పిరి. ఆ సేవకుడు మందు గదికి నిప్పు పెట్టెను. అంతట భయంకరమైన ప్రేలుడు మంటలు ఏర్పడి రాజ స్వాధ్వీమణులందరూ కాలిపోయిరి. ప్రత్యక్షంగా ఈ సంఘటన చూచిన చల్లా పెద్ద ఆ బాధ తట్టుకోలేక ఆత్మహత్య చేసుకొనెను. ఈ రాచ'స్త్రీ'ల త్యాగం అద్భుతం చరిత్ర మరవదు ఎన్నటికి. ఆనాటి సంఘటన పెద్దాపురం ప్రజలు ఎన్నటికీ మరువరూ, మరువలేరు. పెద్దాపురం చరిత్రలో ఈ సంఘటన ఒక అద్భుతమైన విషాద ఘటన.

కోట బయట మార్గంలో జగపతి రాజుని చంకన తీసుకొని వెళ్ళుచున్న కొంపెల్ల లక్ష్మిని రుస్తుంఖాన్ సైనికులు అడ్డగించి ఆ పసిపిల్లవాడు రాచబిడ్డ కదా అని అనిరి. తాను ఒక బ్రాహ్మణ విధవ 'స్త్రీ'నని, ఆ మధ్యనే తన భర్త కాలం చేయగా, తనకు ఈ పిల్లవాడు తప్ప ఈ ప్రపంచంలో ఎవ్వరూ లేరని, తనకు ఈ పిల్లవాడే దిక్కు అని చెప్పినది . అంతేకాక అనేక దైవప్రమాణాలు చేసినది. అంతట ఆ సైనికులు పిల్లవాడిచే ఒక జామపండును కొరికించి ఆ జామపండుని ఆ బ్రాహ్మణ స్త్రీలక్ష్మిని తినమనగా ఆమె ఆ జామపండుని తిననది. అంతట వారు వారిని తల్లీ-పిల్లవాడిగా భావించి విడిచిపెట్టిరి. ఆ పిల్లవాడిని తీసుకొని లక్ష్మి పిఠాపురం మార్గం ద్వారా ప్రయాణము అయ్యెను. రుస్తుంఖాన్ సేనలు కోట గోడలకు త్రాళ్ళు వేసి బురుజులు ఎక్కడం ప్రారంభించిరి. కోటలోకి ప్రవేశించిన సైనికులు కోట ద్వారం తెరవగా రుస్తుంఖాన్ కోట లోపలికి వచ్చెను. కోటలోపల మందుగుండు సామానుల గదిలో కాలిపోయిన దేహాలలో వారసుడైన పిల్లవాడి శవం లేదని గుర్తించి, ఆరా తీయగా పిల్లవాడిని ఎత్తుకొని వెళ్ళిన లక్ష్మి విషయం తెలిసింది. వెనువెంటనే రుస్తుంఖాన్ సైన్యంతో ఆ పసిపిల్లవాడిని పట్టుకొనుటకు పిఠాపురం మార్గంవైపు వెళ్ళగా గొల్లప్రోలు మార్గంలో పిల్లవాడిని, లక్ష్మిని పట్టుకొనిరి. అనంతరం రుస్తుంఖాన్ ఈ పసిపిల్లవాడిని పెద్దాపురం కోటలోకి లక్ష్మితో సహా తీసుకొచ్చెను. బ్రాహ్మణ స్త్రీ అయిన లక్ష్మి రుస్తుంఖాన్ని పరిపరి విధములుగా ప్రాధేయపడి ఆ పిల్లవాడు తన పిల్లవాడేనని చెప్పుట మొదలుపెట్టింది. ఆ రాచబిడ్డను, లక్ష్మిని పెద్దాపురం కోటలో నిర్భందించారు. అంతట ఈ వార్త విజయనగర రాజు అయిన విజయ రామరాజు గారికి తెలిసినది. చంద్రాయమ్మ దేవి గారి ప్రోద్భలంతో ఈ విజయ రామరాజు గారు తన మనుష్యులను కోటలోనికి పంపి రాచబిడ్డను బయటకు తీసుకువచ్చుటకు పథకం సిద్ధం చేసెను.

గతంలో అన్వరుద్దీన్‌ఖాన్ ఆజ్ఞలకు కట్టుబడి రుస్తుంఖాన్ వ్యవహరించెడివాడు. పెద్దాపురం కోటని స్వాధీనం చేసుకొన్న తదుపరి రుస్తుంఖాన్ అన్వరుద్దీన్‌న్ని లెక్కచేయ కుండెను. తన తండ్రి ముగ్గురు రాకుమారులను నిర్దాక్షిణ్యంగా చంపడం చూచిన నూరుద్దీన్ హుస్సేన్ ఒక రోజు రాత్రి తండ్రి అయిన రుస్తుంఖానుడిని నిద్రిస్తుండగా ఖడ్గంతో చంపివేశెను. ఆ తదుపరి పెద్దాపురం కోట అతని ఆధీనంలో ఉండెను. ముస్లీముల మానసిక పరిస్థితి తెలుసుకోవడంలో విజయ నగర విజయరామరాజు గారు సిద్ధహస్తులు. వీరు అన్వరుద్దీన్‌ఖాన్‌ని కలుసుకొని రహస్య పథకం తయారు చేసుకొనిరి. వీరి పథకం ప్రకారం కోట నుండి జగపతి రాజుని తప్పించి విజయరామరాజు తన సేనలతో కలిసి విజయనగరం పయనమయ్యెను ఇతనికి అన్వరుద్దీన్‌ఖాన్ తోడ్పాటు జరిగెను. విషయం తెలుసుకొన్న నురూద్దీన్‌ఖాన్ చేబ్రోలు వద్ద విజయనగర సేనలతో పోరాడెను. ఆ యుద్ధంలో నూరుద్దీన్‌ఖాన్ చంపబడెను. అంతట విజయరామరాజు జగపతిని తీసుకొని విజయనగరం వెళ్ళిపోయెను. అంతట అన్వరుద్దీన్‌ఖాన్ పెద్దాపురం కోటని స్వాధీనపరుచుకొనెను. ఆనాటి నుండి పెద్దాపురం సంస్థానం మహ్మదీయుల వశం అయినది.

విజయ రామరాజు–చంద్రాయమ్మ దంపతులకు సంతతి లేక దూర బంధువుల పిల్లవాడిని దత్తత చేసుకొనిరి. ఆ దత్తుడే ఆనంద గజపతి. బాలుడు అయిన ఆనంద గజపతిని, పెద్దాపురం వత్సవాయ వారి వారసుడు అగు జగపతిరాజు గారిని చంద్రయమ్మా దేవి గారు అమృతమైన ప్రేమతో పెంచిరి. ఈ బాలురిద్దరికీ క్షత్రియ విద్యలన్నింటిని నేర్పించిరి. జగపతి రాజు గారు ప్రతీ విద్యలో ముందు ఉండెడివారు. వీరిని చూచి ఆనంద గజపతి అసూయ, ద్వేషం పెంచుకొనెడివాడు. యుక్త వయస్సు వచ్చు కొలదీ ఆనంద గజపతికి జగపతిరాజుపై పగ, కక్ష పెరిగెను.

## 11.శ్రీ రాజా వత్సవాయ రాయ జగపతి మహారాజు బహద్దూర్

**(కాలం : క్రీ.శ. 1749–1758)**

మహ్మదీయుల చేతిలో పడిన పెద్దాపురం కోటని జగపతుల వంశానికి దక్కించుటకు విజయరామరాజు గారు ప్రయత్నాలు ప్రారంభించారు. శ్రీ రాజా వత్సవాయ సార్వభౌమ తిమ్మ జగపతి ప్రభు పాలనలో ఈ వత్సవాయశాఖలోని వారయిన జగన్నాధరాజు గారు అత్యంత స్నేహంతో కుడి భుజంగా ఉండెడివారు. ఈ జగన్నాధరాజు గారి కుమారుడు రాఘవరాజు గారు. వీరు అత్యంత సాహసి, వీరాధివీరులు. వీరు తనకు తోడుగా రహస్యముగా సైన్యమును ఏర్పాటు చేసుకొనెను. ఈయనికి విజయనగరరాజు అయిన విజయరామరాజు గారు సైన్యంని రహస్యంగా సమకూర్చారు. అంతేకాక యుద్దమునకు కావలసిన ధనమును సమకూర్చి యుద్ద పథకమునకు విజయరామరాజు గారు స్వయంగా రూపొందించినారు. ఈ యుద్దములో అన్వరుద్దీన్‌ఖాన్ ఓడిపోయి పెద్దాపురం సంస్థానం తిరిగి వత్సవాయ వారికి దక్కెను. మహ్మదీయుల నుండి కోటని స్వాధీన పరుచుకొని రాఘవరాజు గారే రాజప్రతినిధిగా ఉండి రాజ్యపాలన చేయడం ప్రారంభించిరి. ఆనంద గజపతిరాజు, జగపతిరాజుని హతమార్చుటకు ప్రయత్నించుచున్నారన్న విషయం చంద్రయమ్మ గారికి తెలిసింది. అంతట ఆమె తన భర్తగారైన

విజయరామరాజు గారు రాత్రి సమయంలో రహస్యంగా ఈ జగపతిరాజును పెద్దాపురం చేర్చిరి. పెద్దాపురం చేరిన శ్రీ రాయజగపతి క్రీ.శ.1749లో పెద్దాపురం సంస్థానమునకు పట్టాభిషక్తులైరి.

శ్రీ రాజా వత్సవాయ రాయ జగపతి మహారాజు బహద్దూర్ గారు కాత్రేనికోన శ్రీ దంతులూరి రామరాజు గారి కుమార్తె అయిన సీతమ్మ గారిని పరిణయమాడిరి. ఈ జగపతి రాజు గారు అశ్వశాస్త్రంలో మహామేధావి. వీరు రాజనీతి, యుద్ధనీతి, పరిపాలనలో నిపుణతని విజయరామరాజు గారి నుండి పొందెను. ఈ జగపతి రాజు గారికి ఇద్దరు రాణులు. వీరు రాజ్యమునకు పాలనకొచ్చు సరికి ముస్తఫానగరం, ఏలూరు, రాజమండ్రి, శ్రీకాకుళము సర్కారులను జాఫర్ ఆలీ అనునతడు పరిపాలించుచుండెను. ఇతడు పెద్దాపురం కోటని జయించుటకు అనేకసార్లు ప్రయత్నించి ఓడిపోయెను. అటు నుండి జగపతిరాజు గారు జాఫర్ఆలీకి ప్రక్కలో బల్లెమువలె ఉండిరి.

క్రీ.శ.1748లో నైజాం పాలకుడు అగు కుమ్రుద్దీన్ఆసఫ్ మరణించెను. ఈ నైజాం పదవిని చేపట్టుటకు అతడి రెండవ కుమారుడు అయిన నాజర్జంగు, అతని మేనల్లుడయిన మీర్జాషా జంగునకు మధ్య పోరాటము ప్రారంభమయ్యెను. ఈ పోరాటములో ఆంగ్లేయులు నాజర్ జంగు పక్షాన, ఫ్రెంచివారు మీర్జాషాజంగు పక్షమున సహాయపడిరి. ఈ పోరాటంలో ఫ్రెంచివారు విజయులై మీర్జాషాజంగు పరిపాలనలోకి వచ్చెను. ఉత్తర సర్కారుల నుండి అర్కాటకు మార్చబడిన అన్వరుద్దీన్ క్రీ.శ.1849లో ఆంగ్లేయులతో రహస్యస్నేహము చేసెను. ఫ్రెంచి వారు తనకు చేసిన మేలుకు ప్రతిఫలముగా వారికి మచిలి పట్టణమును దాని చుట్టు ప్రక్కల ప్రాంతమును, కృష్ణానదికి దక్షిణ ప్రాంతములగు మొగలు రాజ్య ప్రాంతములను కానుకగా ఇచ్చెను. ఆ తదుపరి కొంత కాలమునకు జరిగిన అంతర్యుద్ధ కలహములలో ఇతను చంపబడెను.

మొదటి నైజామగు అసఫ్జా యొక్క తృతీయ కుమారుడు సాల్బత్ జంగును. మీర్జషాజంగు యొక్క వారసునిగా ఫ్రెంచి అధికారి బుస్సీ ప్రకటించెను. ఆ తదుపరి బుస్సీ ఈ సాల్బత్ జంగునకు తోడుగా ఉండెను. సాల్బత్జంగ్ పై అతని దివాను కుట్రను బుస్సీ అనుకోకుండా భేదించెను. దీనితో ఆనందబరితుడైన సాల్బత్ జంగు ఉత్తర సర్కారు ప్రాంతము లను బహుమతిగా బుస్సీకి ఇచ్చెను. అప్పటి నుండి ఈ ఉత్తర ఆంధ్ర సర్కారు ఫ్రెంచి వారి ఆధీనములోనికి వచ్చింది. దీనితో ముస్తఫా నగరం, ఏలూరు, రాజమండ్రి, శ్రీకాకుళం పరిగణాలు కూడా ఫ్రెంచి వారి ఆధీనంలోకి వచ్చెను.

అంతవరకూ ఈ నాలుగు పరిగణాలకు రాజ ప్రతినిధిగా ఉన్న జాఫర్ ఆలీఖాన్ తనకు అందుబాటులో ఉన్న సామంతుల సహాయంతో ఫ్రెంచి వారిపై తిరుగుబాటుకు ప్రయత్నించెను. దివాన్ షానవాజ్ఖాన్, జాఫర్ అలీఖాన్ల కుట్రతో హైదరాబాద్లో చిన్న పోరాటము జరుగగా బుస్సీ దానిని అణిచివేసెను. అదే సమయంలో శ్రీకాకుళం, రాజమండ్రిలలో ప్రతినిధి అయిన ఇబ్రహీంఖాన్ను బుస్సీ ప్రాలద్రోలెను. ఈ ప్రయత్నములో బుస్సీకి విజయరామరాజు గారు తోడ్పడిరి. ఆనాటి నుండి వారిద్దరూ స్నేహితులైరి. బొబ్బిలిని బొబ్బిలి రంగారావు గారు పాలించుచుండిరి. వీరిపై పెద విజయరామరాజు గారికి మొదట నుండి కక్ష, అసూయ కలవు. చివరికి

వారియిరువురికి యుద్ధము అనివార్యమయ్యెను. ఈ యుద్ధంలో బుస్సీ తన సైనిక సహాయాన్ని పెద విజయరామరాజుకి కల్పించెను. అంతేకాక తనకు చేసిన ఉపకారానికి కృతజ్ఞతాభావముతో శ్రీ జగపతి మహరాజు బహద్దూర్ గారు తన సేనను, శక్తిని పెద విజయరామరాజు గారికి కల్పించెను. ఈ యుద్ధంలో బొబ్బిలి వారు ఓడిపోయిరి. బొబ్బిలి కోటలోని యావత్ స్త్రీలు సహగమనం చేసిరి. ఈ సహగమనంలో పిల్లలు కూడా పాల్గొనిరి బొబ్బిలి తాండ్ర పాపారాయుడు ఒక్కడు మాత్రం బ్రతికెను. యుద్ధం ముగిసి పోయిందనే ఆలోచనలో నిద్రిస్తున్న పెద విజయరామరాజు గారిని తాండ్ర పాపారాయుడు ఛాతిపై పొడిచి చంపివేసేను. పెద విజయరామరాజు గారి మరణవార్త తెలిసి చంద్రాయమ్మ గారు తనువు చాలించబోగా, వారి పెంపుడు కుమారుడు అయిన ఆనంద గజపతి మాటకి కట్టుబడి ఆమె ఆ ప్రయత్నం విరమించుకొనెను. అంతట విజయనగరం ఆనంద గజపతిరాజు గారి పాలనలోకి వచ్చింది.

ఫ్రెంచి దేశము నుండి వచ్చిన ప్రత్యేక అధికారి బుస్సీ క్రీ.శ.1758 ఆగష్టు 3వ తేదీన సైనాధిపత్యం ఉత్తర సర్కారు పాలన బాధ్యతలను అప్పగించి కర్ణాటకకు వెళ్లిపోయెను. అయితే ఈ బొబ్బిలి యుద్ధంలో బొబ్బిలి వారికి అన్యాయం జరిగిందని ప్రజలు ఘోషించిరి. ఈ అన్యాయానికి పెద్ద విజయరామరాజు గారే కారకులు అను నిందపడినది. దీనికి అసలు కారకుడు బుస్సీ. ఇతడు అత్యంత మేధావి. నింద తనపై పడకుండా వ్యవహరించేవాడు. ఆ కారణంగా బుస్సీపై ఆనంద గజపతిరాజుకి ద్వేషభావం ఏర్పడింది. బుస్సీతో విజయరామరాజు గారు చేసుకొన్న ఒప్పందములు నచ్చని ఆనందగజపతిరాజు గారు ఆంగ్లేయులతో స్నేహం చేయుటకు ఆలోచించిరి. దీనిలో భాగంగా మద్రాసులో ఉన్న ఆంగ్లేయులను వారు కలిసెను. అప్పటికి ఆంగ్లేయులు మద్రాసు, కలకత్తాలలో బలమైన స్థావరాలను ఏర్పాటు చేసుకొనిరి. అవకాశము కొరకు ఎదురు చూచుచున్న ఆంగ్లేయులు ఆనంద గజపతితో ఒప్పందం కుదుర్చుకొనిరి. ఈ ఒప్పందం ప్రకారం నదీముఖ ద్వారములు. రేవు పట్టణములు మినహా, స్వాధీన పరచుకొన్న ప్రాంతాలు అన్నింటిని ఆనంద గజపతికి ఇచ్చుటకు. దీని నిమిత్తమై ఆనంద జగపతి రాజు గారు నెలకి 50,000/-లు సైనిక వ్యయమునకు నెలకి రూ.6000/- ఉద్యోగాల వ్యయము నిమిత్తం ఇచ్చుటకు ఒప్పందం కుదిరినది. ఫ్రెంచి వారిని ఈ ప్రాంతముల నుండి తరమివేయుటకు అవకాశం వచ్చినదని భావించిన ఆంగ్లేయులు ఆనంద గజపతి రాజు గారి సైన్యంతో తమ సైన్యం కలిపి అద్భుత యుద్ధ పథకం పన్నిరి. తత్ఫలితంగా ఫ్రెంచివారికి, ఆంగ్లేయులకు చెందుర్తి వద్ద యుద్ధము జరిగింది. ఈ యుద్ధంలో ఆంగ్లేయులు విజయం పొందిరి. ఈ యుద్ధము క్రీ.శ.1758లో జరిగెను. ఈ యుద్ధంకు నాయకుడు కల్నల్ పోర్టు. చెందుర్తి యుద్ధ విజయంతో ఆనంద గజపతి తన రాజ్య విస్తరణ తలపట్టెను.

చెందుర్తి యుద్ధంలో తనకు సహకరించని పెద్దాపుర సంస్థానం వారిని, పిఠాపురం సంస్థానం వారిని ఓడింపచూసెను, కక్ష పెంచుకొనెను. తత్ఫలితంగా విజయనగర సేనలకూ, పెద్దాపురం, పిఠాపురం సంస్థానాధిపతులతో యుద్ధం జరిగెను. దీనిలో శ్రీ రాయ జగపతి రాజు గారు తన సైన్యంతో పాల్గొనగా పిఠాపురం

సంస్థాధిపతులు శ్రీ రావు నీలాద్రిరావు గారు వారి సైన్యంతో పాల్గొనిరి. బాల్యంలో ఏర్పడిన కక్షను, పగను రాయజగపతి రాజుపై తీర్చుకొనుటకు సమయం వచ్చినదని ఆనంద గజపతిరాజు గారు భావించిరి. ఉభయ సైన్యముల మధ్య భయంకర యుద్ధం సాగెను. క్రీ.శ.1758 డిసెంబరు నెలలో ఈ యుద్ధం జరిగినది. ఈ యుద్ధం ఉందూరు వద్ద జరిగెను. శత్రువు యొక్క ధాటికి తట్టుకోలేక నీలాద్రిరావు గారు వెనుతిరిగిరి. ఆంగ్లేయుల నుండి పొందిన ఆధునిక యుద్ధఫిరంగులు, అధునాతన తుపాకులతో ఆనంద గజపతి రాజు యుద్ధం చేయుచుండెను. శ్రీ రాజా వత్సవాయ రాయజగపతి మహారాజు గారు అసమాన ధైర్యంతో యుద్ధం చేయుచుండగా తుపాకీ నుండి వెలువడిన గుండు తగిలి నేలకు ఒరిగిరి. వారు స్వర్గస్తులైన రణరంగమునందే అన్ని సంస్కారములు చేయబడినవి.

జగపతి మహారాజు గారి మరణం తెలిసి ఆయన సతీమణులు యిద్దరూ సతీసహగమనం చేయుటకు సిద్ధమయ్యిరి. అంతట ఆనంద గజపతి రాజు గారి సతీమణులు, సహగమనం చేయబోతున్న రాయ జగపతి గారి ఇద్దరి సతీమణులకు పసుపు కుంకుమలు పంపిరి, అంతట రాయజగపతి రాజు గారి సతీమణులు మాకు ఏర్పడిన ఈ దుస్థితే ఆనంద గజపతి రాజు సతీమణులకు ఏర్పడునని చెప్పి అగ్నిలో ప్రవేశించితిరి. ఈ సాధ్వీమణుల శాపం తెలిసిన ఆనంద గజపతిరాజు విజయవాడ వెళ్లి కనకదుర్గ అమ్మవారి గుడిలో అఖండపూజలు చేయడం ప్రారంభించెను. ఆ విధంగా పూజలు చేయుచుండగా స్ఫోటకం వచ్చి మరణించెను. వారి భార్యలకు సతీసహగమనం చేసుకొనే స్థితి కలిగినది. ఆనాటి సాధ్వీమనుల శాపం వారు చెప్పిన 3నెలలు లోపుగానే జరిగినది. ఈ పెద్దాపుర రాచ'స్త్రీ'లు ఎంతటి దైవభక్తి గలవారో వేరే చెప్పనవసరం లేదు. బొబ్బిలి వారికి చేసిన అన్యాయంతో బొబ్బిలి రాచకుటుంబ స్త్రీలు యావత్తూ సహగమనంలో పాల్గొనిరి. ఆ పాపానికి, ఆ ఉసురుకు పెద విజయరామరాజు గారు జీవితాన్ని కొల్పోయారు. శ్రీ రాజా వత్సవాయ రాయ జగపతి మహారాజు బహద్దూర్ గారిని అన్యాయం చేసినందుకు, ఆ రాణుల శాపానికి ఆనంద గజపతి రాజు గారికి సంతానం లేదు.

ఉందూరు యుద్ధం జరిగిన అతికొద్ది రోజులకు హైదరాబాదు నవాబు మీర్ నిజాం వల్లీఖాన్ సైన్యంతో వచ్చి, రాజు మరణించిన పెద్దాపుర సంస్థానాన్ని చేపట్టెను. ఈ తురుష్కుల పాలన 1758 నుండి 1760 వరకూ జరిగింది. ఈ రెండు సంవత్సరములలో ఈ పెద్దాపుర సంస్థానం మహ్మదీయుల పాలనలో ఉండినది. ఆనంద గజపతిరాజు గారికి సంతానం లేకపోవుటచే చంద్రాయమ్మ దేవి గారు తన దగ్గరి జ్ఞాతుల పిల్లవాడు అయిన శ్రీ విజయరామరాజు బహద్దూర్ గారిని పెంచుకొనిరి.

ఉందూరు యుద్ధంలో మరణించిన శ్రీ రాజా వత్సవాయ రాయ జగపతి బహద్దూర్ గారికి 7 సం॥ల వయస్సు కల కుమారుడు శ్రీ రాజా వత్సవాయ శ్రీ తిమ్మ జగపతి మహారాజు గారు కలరు. తండ్రి మరణానంతరం ఈ తిమ్మజగపతి గారిని చంద్రాయమ్మ దేవి గారు చేపట్టిరి. వీరి వద్ద ఈ బాలుడు సుమారు రెండు సంవత్సరములు ఉండెను. గతంలో పెంపుడు కొడుకు అయిన ఆనంద గజపతి, రాయజగపతి విజయనగరంలో చంద్రాయమ్మ

దేవి గారి వద్ద పెరిగి చివరికి శత్రువులైరి. మరల చిన్న విజయరామరాజు గార్కి, వత్సవాయ వారి తిమ్మ జగపతి విజయనగరంలో పెరిగి పెద్దవారయిన యెడల శత్రువులుగా మళ్ళీ మారునని చంద్రాయమ్మ దేవి గారు, విజయనగర మంత్రులు ఆలోచించి పిల్లవాడైన తిమ్మ జగపతికి పెద్దాపుర సంస్థానం అప్పగించాలని నిర్ణయించుకొనిరి.

తత్ఫలితంగా అప్పటికి కొవ్వూరులో మకాంచేసి ఉన్న నైజాం నవాబును ఈ చంద్రాయమ్మ దేవి గారు తిమ్మజగపతితో సహాకలిసి పెద్దాపురం సంస్థానం తిమ్మ జగపతికి ఇవ్వవలయుననియూ, కప్పము కట్టుదమని మాట్లాడిరి. తండ్రికి, కుమారునికి జరిగిన అన్యాయము చెప్పిరి. అంతట నవాబు కప్పము కట్టించుకొనుట మంచి మార్గమని నిర్ణయించుకొని పెద్దాపుర సంస్థానాన్ని శ్రీ రాజావత్సవాయ తిమ్మజగపతి రాజు బహద్దూర్ గారికి స్వాధీనం చేసిరి. వెనువెంటనే చంద్రాయమ్మ దేవి గారు పౌరోహితులచే ముహూర్తం పెట్టించి శ్రీ తిమ్మ జగపతిని పెద్దాపురం సంస్థానానికి పట్టాభిషక్తుడిని చేసిరి. ఆనాటి నుండి ఈ పెద్దాపుర సంస్థానం శ్రీ రాజా వత్సవాయ వారికి దక్కింది. ప్రతి సంవత్సరము 1,14,283 వరహాలు కప్పము కట్టుటకు నిర్ణయింపబడింది.

## 12.శ్రీ రాజా వత్సవాయ విద్వత్ తిమ్మజగపతి మహారాజు బహద్దూర్

(కాలం : క్రీ.శ. 1760-1797)

ఫ్రెంచి వారిపై ఆంగ్లేయులు అనేక స్థావరములలో విజయము సాధించుటతో అబ్బురపడిన నిజాం సాల్బత్ జంగ్ ఆంగ్లేయుల మైత్రి కోరి వారితో సంధి చేసుకొనెను. ఈ సంధి ప్రకారం నిజాం కోటని, ప్రాంతాలకు ఆంగ్లేయుల రక్షణ బాధ్యత ఏర్పడింది. ఈ నిజాం ఫ్రెంచి వారితో గల సంబంధాలను వదులుకొనెను. ప్రతిగా ముస్తఫానగర్, ఏలూరు, రాజమండ్రి, శ్రీకాకుళం మొత్తం యావత్తు ఉత్తర సర్కారు ప్రాంతాలన్నింటిని ఆంగ్లేయులకు దత్తం చేసెను. అప్పటి నుండి ఈ ఉత్తర సర్కారులన్నీ బ్రిటీషు వారికి బానిసలైరి. గతంలో ఈ సర్కారు ప్రాంతంలోని సంస్థానాధిపతులు నిజాంకు కప్పము సరిగా కట్టెడివారు కాదు. వారి నుండి మంచి మాటలతో కప్పము వసూలు చేయుటకు నిజాం బాకీపడిన సంస్థానాధీశులకు బిరుదులు ఇచ్చి ప్రసన్నులను చేసి తమకు రావలసిన కప్పమును సంతోషంగా వసూలు చేసుకొనెడివారు. ఎదుటివారికి "బిరుదులు" ఇచ్చే పద్ధతిని ఆంగ్లేయులు నిజాం నుండి గ్రహించిరి.

పిఠాపురం సంస్థానాధిపతులు ఆంగ్లేయులకు కప్పము బాకీ పడగా శ్రీ రాజా వత్సవాయ విద్వ తిమ్మ జగపతి బహద్దూర్ గారు పిఠాపురం వారి తరుపున వారి బాకీ పడిన మొత్తం చెల్లించెను. ఆ విధంగా చెల్లించిన బాకీ సొమ్మును పిఠాపురం సంస్థానం వారు శ్రీ విద్య తిమ్మ జగపతి గారికి తిరిగి ఇవ్వలేక పోయిరి. ఈ బాకీ నిమిత్తం పిఠాపుర సంస్థానాన్ని శ్రీ విద్వ తిమ్మ జగపతి గారు స్వాధీనం చేసుకొని తమ ప్రతినిధిని నియమించిరి. ఈ విధంగా క్రీ.శ.1772 నుండి 1775 వరకూ పిఠాపురం సంస్థానం అంతయూ పెద్దాపుర సంస్థానాధిపతుల ఆధీనంలో ఉండినది. శ్రీ బుచ్చి వెంకట మహిపతి రాయనంగారు శ్రీ వత్సవాయ వారికి బాకీ సొమ్ము ఇచ్చివేసి క్రీ.శ.1775లో పిఠాపుర సంస్థానాన్ని తిరిగి స్వాధీన పరచుకొనిరి.

శ్రీ రాజా వత్సవాయ విద్వ తిమ్మ జగపతి మహారాజు బహద్దూర్ గారు విద్యలలో మేటి. వీరు మహా పండితులు, పరిపాలనలో అఖండులు. పెద్దాపుర సంస్థానం నిజాం నవాబుకి కప్పము కింద ప్రతీ సంవత్సరము 1,14,283 వరహాలు చెల్లించెడివారు. ఆ తదుపరి క్రీ.శ.1778లో శ్రీ విద్వతిమ్మ జగపతి మహారాజు బహద్దూర్ గారి కాలంలో ఆంగ్లేయులకు ప్రతి సంవత్సరమూ 1,47,361 వరహాలను కప్పముగా కట్టెడువారు. ఈ తిమ్మ జగపతి గారికి "విద్వత్" అను బిరుదు ఇవ్వబడినది. ఆంగ్లేయులు తమకు దాఖలు పడిన ఉత్తర కోస్తా మున్నగు ప్రాంతాలను తమ పద్ధతి ప్రకారం పరిగణాలుగా విభజించిరి. ఆంగ్లేయులు తమ పరిగణాలకు ముఖ్యాధికారిని సభ్యులతో వేసి పాలించుట ప్రారంభించిరి ఈ ఉత్తర సర్కారులు ఆంగ్లేయుల వసమగుటకు పూర్వము ఈ సర్కారు ప్రాంతాల సంస్థానాధిపతులు నవాబుకి కప్పమును సరిగా చెల్లించకుండిరి. సంస్థానాధి పతుల నుండి కప్పము వసూలు చేయుటలో ఇబ్బందులు తొలగించుటకు ఆంగ్లేయులు 'కలెక్టర్' అనెడి అధికారులను దేశం అంతా ప్రవేశపెట్టిరి ఇది క్రీ.శ.1794. ఆనాటి నుండి ఆంగ్లేయులు భారతదేశంలో కలెక్టర్లుకు పాలనాధికారం ఇచ్చిరి. ఈ బ్రిటీషు పాలకులకు తెలుగు భాష రాదు. చాలా మంది సంస్థానాధిపతులకు ఇంగ్లీషురాదు. ఈ కారణంగా ఆంగ్లభాష కొద్దిగా తెలిసిన వ్యక్తి కాంగ్రేగుల జోగిపంతులు, ఇతను తన మాటల నేర్పుతో సంస్థానాధిపతులను వశపరచుకొని వారి వారి కార్యములను నిర్వహించెడివాడు. వారి వారి పనుల నిమిత్తం సంస్థానాధిపతులు ఈ జోగి పంతులు ఇంటికి వచ్చెడివారు.

ఒకసారి శ్రీరాజావత్సవాయ విద్వతిమ్మ జగపతి మహారాజు బహద్దూర్ గారు ఈ జోగి పంతులు ఇంటికి వెళ్ళిరి. ఇంటలోవున్న పంతులు ఆలస్యం చేయగా గుర్రపుబగ్గీలో వచ్చిన రాజు గారు జోగిపంతులు అరుగుపై కూర్చొనిరి. అక్కడ జోగిపంతులు వీపుకు వేసుకొనే తలగడ తీసి విద్వతిమ్మ జగపతి రాజు గారు వారి వీపు భాగంలో వేసుకొని కూర్చొనిరి. ఇంతలో ఇంటిలోపలి నుండి బయటకి వచ్చిన జోగిపంతులు శ్రీ తిమ్మజతపతి రాజుగారిని, వారు తీసుకొన్న తలగడని చూసి కోపేద్రేకుడై "మర్యాద తెలియదా? తిమ్మజగపతిని తిమ్మన్ని చేసెదెను" అని ప్రేలడం జరిగింది. ఆంగ్లభాషలో ఎలాంటి పూర్తి పాండిత్యం లేకుండా ఉండి కాస్త పరిజ్ఞానంతో ఉన్న ఇతడిని ఆదరించిన సంస్థానాధిపతులను విమర్శించే స్థితికి చేరాడు ఈ జోగిపంతులు. అంతట రాజుగారు "జోగిని" చేయుదునని శపథం చేసి వెళ్ళిరి. ఈ విధమైన అవమానములు గతంలో సంస్థానాధిపతులకు జోగిపంతులు చెయ్యడం జరిగింది. పరిస్థితి తెలుసుకొన్న శ్రీ విద్వతిమ్మ జగపతి గారు వివిధ సంస్థానాధిపతులకు లేఖలు రాసి వారిని అందరిని కూడగట్టుకొని వారి తరపున రాచకార్య వ్యవహారములు బ్రిటీషు వారితో తను చేయులాగున బ్రిటీషు వారితో ఒప్పందం చేసుకొనిరి. ఈ కారణంగా వివిధ సంస్థానాధిపతులు పెద్దాపుర సంస్థానంకు వచ్చెడివారు. ఆ తదుపరి అతి కొద్ది కాలమునకు ఈ జోగి పంతులు మతిచెడి వీధులలో తిరిగి మరణించెను.

ఈ రాజు గారి కాలంలో వ్యవసాయము, వస్త్రములు తయారుచేయుట, కంచు విగ్రహములు తయారుచేయుట ముఖ్య వృత్తులుగా ఉండి ప్రజలు సుఖంగా ఉండిరి. ఆంగ్లేయ పాలన ప్రారంభమయిన తదుపరి

సంస్థానాధిపతులకు యుద్ధాలు, దండయాత్రలు, పోరాటాలు నిలచి పోయినవి. కానీ శ్రీ విద్వ తిమ్మ జగపతి గారు ఒకసారి మన్నెసీమలోని రాఘవరాజు సీమలోని వారిని అదుపు చేయుటకు యుద్ధం చేసిరి. ఈ విద్వ తిమ్మ జగపతి గారి ఆస్థానంలో మంత్రిగా శ్రీ పాణింగిపల్లి రామచంద్రుడు గారు ఉండెడివారు. సేనాధిపతిగా శ్రీ వత్సవాయ కులజుడు అయిన జగ్గరాజు గారు ఉండెడివారు. ఈ రాజు గారు పండితులను సత్కరించెడి వారు. శ్రీ విద్య తిమ్మ జగపతి రాజు గారికి విజయనగర రాజుగారైన శ్రీ చిన్న విజయ రామ గజపతి రాజు గారికి మధ్య మంచి స్నేహం ఉండేది. వీరు ఉభయులు పరస్పరం గౌరవించుకొనేవారు. క్రీ.శ.1786 మే నెలలో ఉత్తరాంధ్ర ప్రాంతంలో భయంకరమైన రాక్షసగాలి వచ్చినది. దీని వలన అపారమైన నష్టం వాటిల్లినది. ప్రజల జీవన స్థితులు తారుమారు అయ్యెను. దీని తదుపరి 1790లో ఘోరమైన కరువు ఏర్పడినది. శ్రీ 'విద్వత్' తిమ్మజగపతిరాజు బహద్దూర్ గారు అమితమైన అన్నదానం, వస్త్రదానం చేసిరి. అయిననూ వేలకొలదీ జనం అన్నం లేక మరణించిరి. ఈ ఉత్తరాంధ్ర సర్కారులో చాలా మంది వారి వారి ప్రాంతాలను విడిచిపెట్టి దూరప్రాంతాలకు అనగా మద్రాసు, కలకత్తాకు వలసపోయిరి. వరుసగా మూడు సం॥లు కరువుతో ఈ ప్రాంతాలు నాశనమయినవి. ఇతర సంస్థానములలో జనం అధికంగా మరణించిరి. కానీ తిమ్మజగపతి గారి ఆదరణతో పెద్దాపురం సంస్థానం ప్రాంతంలోని ప్రజలు కష్టములు నుండి గట్టెక్కిరి. ఈ రాజు గారి అన్నదానము, వస్త్రదానం వలన ఇతర ప్రాంతాల ప్రజలు పెద్దాపురం చేరిరి. ఈ విద్వతిమ్మ జగపతి గారి ఆస్థానంలో అష్టదిగ్గజములు అను కవులుండెడివారు. వారిలో ముఖ్యులు శ్రీ ఏనుగు లక్ష్మణ కవి, శ్రీ చల్లా వెంకట కవి, శ్రీ వక్కలంక వీర కవి. ఈ విద్వతిమ్మ జగపతి గారి కుమారుడు శ్రీ రాజావత్సవాయ రాయ జగపతి గారు. ఈ యువరాజు యొక్క వివాహము అత్యంత వైభవముగా తండ్రిగారు చేసిరి. శ్రీ రాజా వత్సవాయ విద్వత్ తిమ్మ జగపతి బహద్దూర్ గారు క్రీ.శ.1797లో స్వర్గస్థులైరి.

## 13.శ్రీ రాజా వత్సవాయ రాయ జగపతి మహారాజ బహద్దూర్

(కాలం : క్రీ.శ. 1797-1804)

వీరు రాజ్యపాలనను 22 సం॥ల వయస్సులో ప్రారంభించిరి. వారు అత్యంత దేహసౌందర్యం గలవారు. తండ్రి గారి వలెనే వీరు కూడా మేధావులు. వీరు తమ పరిపాలనలో రాజ్యవిస్తరణ చేసిరి. క్రీ.శ. 1803లో మొగలుతుర్రు సంస్థానంలో కోరుకొండ, దాటిపల్ల పరిగణాలను వేలంలో కొనినారు. వీరి కాలంలో సంస్థానం యొక్క విస్తరణం జరిగి మంచి ఉచ్ఛస్థితిని పొందినది. అన్నపిండి అమ్మన్న పంతులు గారిని దివానుగా ఏర్పాటు చేసిరి. ఈ రాజు గారికి లక్ష్మీనరసాయమ్మ దేవి గారు, బుచ్చి సీతాయమ్మ దేవి గారు, బుచ్చి బంగారయ్యమ్మ దేవి గారు అను ముగ్గురు భార్యలు కలరు. శ్రీ లక్ష్మీ నరసాయమ్మ దేవి గారికి క్రీ.శ.1795లో ఒక పుత్రుడు జన్మించెను. ఈ బాలుని పేరు శ్రీ రాజా బుచ్చి తిమ్మజగపతి గారు. కానీ అతి చిన్న వయస్సులో ఇతడు కాలం చేసెను. శ్రీ రాజా వత్సవాయ రాయ జగపతి మహారాజు బహద్దూర్ గారు 7సం॥లు పాలించి, ఆకస్మికంగా

అనారోగ్యంతో కాలం చేసిరి. క్రీ.శ.1804 ఏప్రియల్ 23వ తేదీన మరణించారు. ఈ ముగ్గురు రాణులకు ఆంగ్ల ప్రభుత్వం వారు పెర్మనెంట్ సెటిల్‌మెంట్ అను పథకమును చేపట్టిరి. దీనిని క్రీ.శ.1803 రాజమండ్రి ప్రాంతంలో అమలు పరిచిరి. శ్రీ రాజా వత్సవాయ రాయ జగపతి బహద్దూర్ గారి మరణానంతరం పెద్దాపురం సంస్థానం క్రీ.శ.1804 నుండి 1809 వరకూ ఆంగ్లేయుల పర్యవేక్షణలో పరిపాలన జరిగినది. శ్రీ రాజా వత్సవాయ రాయ జగపతి గారి మరణం తదుపరి ఈ సంస్థానం క్షీణించుట ప్రారంభమయినది.

## 14.శ్రీ రాజా వత్సవాయ లక్ష్మి నరసయమ్మ దేవి మహారాణి బహద్దూర్

(కాలం : క్రీ.శ. 1809-1814)

శ్రీ రాయ జగపతి రాజు గారి మరణ శాసనం ప్రకారం వీరు రాజ్యపాలనలోకి వచ్చిరి. వీరికి సంతానం లేనందున దత్తత చేసుకొనుటకు ఆంగ్లేయుల నుండి అనుమతి పొందిరి. దాని ప్రకారం వీరు గోపాలపురపు శ్రీ వత్సవాయ సూరపరాజు గారి మూడవ పుత్రుడు అగు శ్రీ చినజోగిరాజుని దత్తత చేసుకొనిరి. శ్రీ రాజావత్సవాయ జ్ఞాతులలో భీమవరపుకోట వారు జ్యేష్ట జ్ఞాతులు, గోపాలపురపు వారు కనిష్ట జ్ఞాతులు. దత్తతకు కనిష్ట జ్ఞాతులలోని వారిని తీసుకొనుట జరిగినది. రాణీ గారు 'స్త్రీ' అగుటచే వ్యవహారాలు అన్నీ మంత్రిగారయిన ఆనప్పిండి అమ్మన్న గారే చూచెడివారు. ఈ దివాను గారు చేయనటువంటి మోసం ఏదీ లేదు. వారు సర్వస్వతంత్రులై వ్యవహరించిరి. శ్రీ వత్సవాయశాఖలోని వారందరితో శత్రుత్వము ఏర్పరచుకొనిరి. వీరు అతి దుర్మార్గుడిగా ముద్ర వేయబడిరి. ఆ తదుపరి ఆంగ్లేయులు తమ రక్షణ ఒప్పందం ప్రకారం దత్తుడు మైనరు అయినందున కోట రక్షణ బాధ్యత ఆంగ్లేయులు తీసుకొనిరి. కొంతకాలమునకు దత్తుడు మరణించెను. ఆ తదుపరి లక్ష్మి నరసయమ్మ దేవి గారు మరలా దత్తతకు ప్రయత్నించగా భీమవరపుకోట శ్రీరాజా వత్సవాయ జగన్నాధరాజు గారు దత్తు చెల్లదని వాదించిరి. అంతట జిల్లా కలెక్టరు సమక్షంలో రాజీ కుదుర్చబడినది. దాని ప్రకారం శ్రీ లక్ష్మినరసయమ్మ గారు సంస్థానమును పాలించుటకు వారి అనంతరం మిగిలిన రాణులు పాలించుటకు అంతవరకూ భీమవరంకోట శ్రీ రాజా వత్సవాయ జగన్నాధరాజు గారికి పెద్దాపురం సంస్థానములోని కొతాము సంస్థానమును పాలించుకొనేటట్లు చేయబడినది.

శ్రీ లక్ష్మి నరసయమ్మ దేవి గారు పది సంవత్సరములు పాలించిరి. క్రీ.శ.1810లో స్వర్గస్తులైరి. శ్రీ లక్ష్మి నరసయమ్మ దేవి గారి కాలంలో ఆంగ్లేయులకు చెల్లించాల్సిన కప్పము మొత్తము బాకీ అధికముగా ఉండినది. ఈ రాణి గారికి పరిపాలనలో ఉన్న నిస్సహాయత పరిస్థితిని ఆసరాగా తీసుకొని కొంతమంది వ్యక్తుల కారణంగా ఆదాయము తగ్గి వ్యయము అధికమయి పోయినది. దాని ఫలితంగా ప్రభుత్వం వారికి చెల్లించాల్సిన కప్పము యొక్క బాకీ మొత్తము అధికంగా పెరిగినది. శ్రీ లక్ష్మి నరసయమ్మ దేవి గారి మరణం అనంతరం అనగా క్రీ.శ.1814 నుండి 1828 వరకూ ఈ పెద్దాపురం సంస్థానం బ్రిటీష్ వారి పర్యవేక్షణలో పరిపాలన జరిగినది. కోర్టులోని దావా కారణంగా ఆంగ్లేయ ప్రభుత్వం ఆధీనమున ఈ సంస్థానం ఉండెను. చివరికి కోర్టు

తీర్పు శ్రీ బుచ్చి సీతాయమ్మ గారికి అనుకూలముగా వచ్చిన పిదప సంస్థానం వారికి అప్పచెప్పడం జరిగింది.

## 15.శ్రీ రాజా వత్సవాయ బుచ్చి సీతాయమ్మ దేవి మహారాణి బహద్దూర్

(కాలం : క్రీ.శ. 1828-1833)

శ్రీ లక్ష్మీ నరసయమ్మ దేవి గారి మరణం తరువాత శ్రీ రాజా వత్సవాయ బుచ్చి సీతాయమ్మ దేవీ మహారాణి బహద్దూర్ గారు పరిపాలనకు వచ్చిరి. ఈ రాణిగారు అత్యంత దాన గుణం కల్గినవారు. వీరు తమకు సంతానం లేనందున కోట గంగ్రేడు నందు గల వత్సవాయ వంశీయుడు అయిన శ్రీ రాజా వెంకట జగపతి రాజుని అభిమాన పుత్రునిగా పెంచుకొనిరి. శ్రీ రాజా వత్సవాయ నరసరాజు గారి కుమారుడే ఈ అభిమాన పుత్రుడు అయిన శ్రీ రాజా వెంకట జగపతి రాజు గారు. ఈ దత్తత చెల్లదంటూ బందరు కోర్టులో శ్రీ జగన్నాధరాజు గారు వేసిన దావాకి కోర్టు వారు అనుకూలముగా తీర్పు ఇవ్వడం వలన ఈ దత్తత చెల్లక శ్రీ రాజా వెంకట జగపతి రాజు గారు శ్రీ బుచ్చి సీతాయమ్మ దేవి గారి అభిమాన పుత్రుడుగా పరిగణింపబడెను. ఈ రాణి గారు అభిమాన పుత్రుడు అయిన శ్రీ రాజా వత్సవాయ శ్రీ వెంకట జగపతి రాజు గారికి మూలపల్లి గ్రామంలో దంతులూరి వారి ఇంట అత్యంత వైభవంగా భారీ ఏర్పాట్లతో వివాహం చేసిరి. భారీగా మందుగుండు సామాగ్రిని ఉపయోగించిరి. అయితే పెండ్లి తరువాత మందుగుండు సామాగ్రి వలన ఆకస్మికంగా ఏర్పడిన అగ్ని జ్వాలలకు శ్రీ వెంకట జగపతి రాజు గారి భార్య మరణించింది. నూతన వధువు మరణించెను.

వీరు పెద్దాపురంలో అన్నదాన సత్రమును ఏర్పాటు చేసి దానికి 266 ఎకరముల 67 సెంట్లు భూమిని వ్రాసి ఇచ్చిరి. మరలా కత్తిపూడి వద్ద ఒక అన్నదాన సత్రమును ఏర్పాటు చేసి 244 ఎకరముల 75 సెంట్లు భూమిని ఏర్పరచిరి. ఈ సాధ్వీమణి అనేకమయిన దానధర్మములు అధికంగా చేసిరి. ఈ రాణీగారు స్థాపించిన సత్రములలో రెండు పూటలూ అత్యంత చక్కనైన భోజనం ఏర్పాటు చేయవలసినదిగా ఏర్పాటు చేసిరి.

క్రీ.శ.1832లో అత్యంత భయంకరమైన ఉప్పెన, గాలి వచ్చినది. భయంకరమైన పశునాశనం, పంట నాశనం, గృహనాశనం సంభవించినవి. ఆ తదుపరి 1833లో ఘోరమైన కాటకము వచ్చినది. వేలకొలదీ జనులు దేశము వదలి వెళ్లిపోయిరి. రాజ్యం శవాలతో నిండిపోయినది. రోడ్ల వెంబడి మద్రాసుకి జనం తరలిపోయిరి. మార్గ మధ్యమున ఎంతో మంది మరణించిరి. వారి శవాలు దిక్కులేనివిగా పడిపోయినవి. పిల్లలకు తిండి పెట్టలేక పిల్లలను అమ్ముకొనిరి. అత్యంత భయంకరమైన కరువు రాక్షసి తన విశ్వ రూపంతో నాట్యం చేసినది. పంటలు లేక ఆదాయం తగ్గిపోయినది. ఆ కారణంగా ప్రభుత్వం వారికి చెల్లించాల్సిన కప్పము బాకీ పెరిగిపోయినది. ఆకస్మిక అనారోగ్యం వలన శ్రీ బుచ్చి సీతాయమ్మ దేవి గారు నవంబరు 22, 1835వ సంవత్సరం ఆదివారం స్వర్గస్తులైరి.

శ్రీ బుచ్చి సీతాయమ్మ గారి మరణం తదుపరి పెద్దాపుర సంస్థానం క్రీ.శ.1833 నుండి 1836 వరకూ బ్రిటీష్ వారి అధికారములో పాలించబడినది. సీతాయమ్మ గారు జీవించి ఉన్న చివరి కాలంలో ఈ సంస్థానం

ఆంగ్లేయుల ఆధీనంలో ఉండినది. దీనికి అసలు కారణం అధిక మొత్తంలో బాకీపడిన 'కప్పం' అని తెలియచున్నది. సంస్థానమును జప్తు చేయు ఉద్దేశ్యముతో ఆంగ్ల ప్రభుత్వం స్వాధీనం చేసుకొనెను.

## 16.శ్రీ రాజా వత్సవాయ బుచ్చి బంగారయమ్మ దేవి మహారాణి బహద్దూర్

(కాలం : క్రీ.శ. 1836-1838)

ఈ పెద్దాపురం సంస్థానమును క్రీ.శ.1836లో శ్రీ బుచ్చి బంగారయమ్మ గారికి ఇచ్చిరి. శ్రీ బుచ్చి బంగారయమ్మ గారు ఈ సంస్థానమును కేవలం రెండు సంవత్సరములు మాత్రమే పాలించిరి. ఈ రాణిగారు భీమవరపుకోట జగన్నాధరాజు గారి ద్వితీయ కుమారుడు అయిన శ్రీ రాజా వత్సవాయ సుదర్శణ జగపతిరాజుని అభిమాన పుత్రునిగా పెంచుకొనిరి. శ్రీ బుచ్చి బంగారయమ్మ దేవి గారు క్రీ.శ.1838లో కాలం చేసిరి. శ్రీ రాజా వత్సవాయ రాయ జగపతి మహారాజు బహద్దూర్ గారు వీలునామాలో యిచ్చిన అధికారము రీత్యా వారి ముగ్గురు రాణులు ఈ పెద్దాపుర సంస్థానాన్ని పరిపాలించిరి. ఈ వీలునామాని ఆనాటి న్యాయస్థానము గౌరవించినది.

## 17.శ్రీ రాజా వత్సవాయ సూర్యనారాయణ జగపతి మహారాణి బహద్దూర్

(కాలం : క్రీ.శ. 1839-1847)

భీమవరపు కోట శ్రీ రాజా వత్సవాయ జగన్నాధరావు గారి జ్యేష్ఠ కుమారుడు శ్రీ రాజా వత్సవాయ సూర్యనారాయణ మహారాజు బహద్దూర్ గారు. వీరు గతంలో కలెక్టరు గారి మధ్యవర్తిత్వం కారణంగా కొఠాము సంస్థానాధీశులైరి. శ్రీ బుచ్చి బంగారయమ్మ గారి మరణం తదుపరి పెద్దాపురం సంస్థానం వీరికి క్రీ.శ.1839లో అప్పగించడమైనది. పెద్దాపురం సంస్థానాన్ని పాలించిన శ్రీ రాజా వత్సవాయ వారికి వీరు జ్యేష్ఠ జ్ఞాత వంశీయులు. శ్రీ రాజా వత్సవాయ వంశంలోని జ్యేష్ఠజ్ఞాతులకు ఈ పెద్దాపురం సంస్థానం అప్పగించడమైనది. శ్రీ సూర్యనారాయణ జగపతి మహారాజు బహద్దూర్ గారు పరిపాలనకు వచ్చుటకు ముందర ముగ్గురు రాణులు ఈ సంస్థానం పరిపాలించిరి. ఈ ముగ్గురు రాణుల కాలంలో పరిపాలనా దక్షత లోపించుట, దివాను అమ్మన్న పంతులు నిర్వాకం, కరువుకాటకాలు, భారీ స్థాయిలో జరిగిన వివాహాది కార్యములు వలన పెద్దాపురం సంస్థానం ఆంగ్ల ప్రభుత్వం వారికి ఇవ్వవలసిన బాకీ అత్యంత అధికమయిపోయినది. కొద్దికాలమునకు రావలసిన అధిక బాకీ కప్పము నిమిత్తం ఆంగ్ల ప్రభుత్వం వారు ఈ పెద్దాపురం సంస్థానాన్ని వేలం వేసిరి. కానీ వేలంలో ఏ ఒక్కరూ ఈ సంస్థానాన్ని పాడలేదు. ఆ కారణంగా ప్రభుత్వం వారే ప్రభుత్వపాటతో సొంతం చేసుకొనిరి. ఆ విధంగా ఈ సంస్థానం క్రీ.శ.1847 నుండి శ్రీ వత్సవాయ వారి నుండి తొలగిపోయినది.

శ్రీ రాజా వత్సవాయ సూర్యనారాయణ జగపతి గారు వారి స్వంత స్థానమైన కొఠాము సంస్థానానికి వెళ్ళిరి. పెద్దాపురం సంస్థానం వారు క్రీ.శ. 1847 నాటికి బాకీ పడిన కప్పము రూ.8,16,329/-లు ప్రభుత్వం వారి సొంతపాట రూ.1,69,434/- సంస్థానాన్ని ఎవరూ పాడక పోవుటచే ప్రభుత్వం వారు పాడిరి. శ్రీ సూర్యనారాయణ జగపతి రాజు గారు తునిని రాజధానిగా చేసుకొని కొఠాం సంస్థానం పాలించుటకు వెళ్ళిరి.

ఈ పెద్దాపురం కోటకి ఉత్తరమున సహజసిద్ధమైన ఎత్తైన రాతి కొండలు ఉన్నవి. ఇది అత్యంత దోషం.

ఉత్తర భాగమునకు అధిపతి గ్రహం 'బుధ' గ్రహం. ఈ బుధగ్రహం ధనకారకుడు, వ్యవహార కారకుడు. అభివృద్ధి కారకుడు. ఇతనినే 'కుభేరుడు' అందురు. ఈ పెద్దాపురం కోటకు బుధ బలం లోపించింది. ఈ కారణముగానే ఈ కోటని నిర్మించిన పెద్దపాత్రుని చేతులు మారి, ఆ తదుపరి రెడ్డి కులస్తుల చేతుల్లో పడినది. ఆ తదుపరి ముఖ్యంగా మహ్మదీయుల చేతుల్లో పడినది. వారి తరువాత శ్రీ వత్సవాయ వారి ఆధీనంలోకి వచ్చి అనేక ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకుని, మధ్యలో ఆంగ్లేయుల వశమై ఆ తదుపరి శ్రీ వత్సవాయ జ్యేష్ఠజ్ఞాతుల చేతులో పడి చివరికి దివాలా తీసి వేలం వేయబడినది. చిట్టచివరికి ఆ కోట నేలమట్టం చేయబడి ప్రస్తుతం వ్యవసాయం చేయబడుతున్నది. కోట పూర్తిగా మట్టిలో కలసిపోయినది.

ఇది అంతా ఉత్తర స్థానం యొక్క దోషం. ఇకపోతే కోట యొక్క ఉత్తర వాయువ్యంలో ఒక పెద్ద చెరువు ఉండేది. ఇది అత్యంత దోషం. ఉత్తర వాయువ్యదోషాలుండిన యడల అట్టి గృహంలో నుంచి వ్యక్తులు మాయమగుట లేక ఆకస్మిక మరణములు, ప్రవాస జీవనం కల్గును. గనుకనే శ్రీ రాజా వత్సవాయ జగపతి రాజు గారు తమ స్థానం వీడి ప్రవాస జీవనాన్ని విజయనగరంలో గడపవలసి వచ్చింది. రుస్తుంఖాన్ దుర్మార్గ చర్యవలన ముగ్గురు రాకుమారులు హత్యచేయబడిరి. ఈ రుస్తుంఖాన్‌ను తప్పించుకొనుటకు ఆనాటి అంత:పుర రాచస్త్రీలు అగ్నిలో ఆహుతి అయ్యిరి. ఆ తరువాత శ్రీ జగపతి రాజు గారు ఉండూరు యుద్ధంలో తుపాకీగుండు తగిలి చిన్నవయస్సులో స్వర్గస్తులైరి. ఈ ఉత్తర వాయువ్య దోషం వలన అంత:కలహాలు, దత్తుని భార్య, పెళ్ళి సందర్భంగా జరిగిన బాణాసంచా ప్రేలుడు ప్రమాదంలో మరణించుట. శ్రీ బుచ్చి లక్ష్మినరసయమ్మ గారికి, శ్రీ బుచ్చి సీతాయమ్మ గారికి పరస్పర విరోధం, జ్ఞాతులతో కోర్టు వివాదాలు, చిట్టచివరికి ఉత్తర వాయువ్య దోషంతో దివాలా తీయుట జరిగినది. ఈ పెద్దాపురం కోటకి ముఖ్యంగా తూర్పు ఈశాన్య బలము లోపించినది. ఈ కారణముగానే అభివృద్ధి చెందలేక పోయినది. ఈ పెద్దాపురం కోటకి దక్షిణ బలములేదు. దక్షిణానికి అధిపతి కుజుడు. ఈ దోషం కారణంగా శత్రువులు పెరిగిరి. మొత్తానికి ఒక అద్భుతమైన కోట అంతర్థానం అయిపోయి చరిత్రని మిగిల్చింది.

## 18.దేవదాసీలు...

శ్రీ రాజా వత్సవాయ జగపతి రాజులు పెద్దాపురం సంస్థానాన్ని పరిపాలించు కాలంలో సుమారు 17వ శతాబ్దము చివరి భాగంలో కళలను అనగా నృత్యకళను బాగుగా ఆదరించిరి. కొంత మంది ఈ నృత్యకళను జీవనాధారంగా చేసుకొని పెద్దాపురంలో స్థిరపడిరి. శ్రీ రాజావత్సవాయ బుచ్చి సీతాయమ్మ గారు, వారి అభిమాన కుమారుడు శ్రీ రాజా వత్సవాయ వెంకట జగపతి గారి వివాహమును మూలపల్లి అను గ్రామంలో నిర్వర్తించినపుడు బోగం మేళాలు భారీస్థాయిలో ఏనుగుల ఊరిగింపుతో ఏర్పాటు చేసారు. అనగా ఈ క్రీ.శ.18వ శతాబ్దంలో ఈ నృత్యకళ భోగంమేళాల రూపంలో రూపుదిద్దుకొన్నవి.

అంతకు పూర్వం నృత్యకళలో పరిపూర్ణత సాధించిన యువతిని మొదటిసారిగా కృష్ణుని కోవెలలో నృత్యం చేయించి దేవునికి అర్పించెడివారు. నాటి నుండి ఆ యువతి దేవుని సేవలో కృష్ణుడిని కొలుస్తు రాజసభలో

నృత్యం చేసి రాజులకు, రారాజులకు వినోదం అందించెడివారు. శ్రీ విద్వత్ తిమ్మజగపతి రాజు గారు జోగిపంతులు అనే ఆంగ్ల అనువాదకుడిని రప్పించి, ఆంగ్లేయులతో సంస్థానాధిపతుల వ్యవహారాలను నిర్వర్తించెడివారు. ఆ సందర్భంగా అనేక మంది సంస్థానాధీశులు ఈ విద్వత్ తిమ్మజగపతి రాజు గారి వద్దకు వచ్చెడివారు. ఆ విధంగా వచ్చెడి అతిథులకు పెద్ద హవేళీ, చిన్న హవేళీలను అతిథి గృహాలుగా ఇచ్చెడివారు. ఈ అతిథులకు రాజభవనంలో "నృత్య"కళ ప్రదర్శించబడేది. ఆయా సంస్థానాధీశులు నృత్యకళాకారులకు బహుమతులు ఇచ్చెడివారు. ఆ విధంగా అత్యంత పవిత్రంగా దైవ సంబంధంగా ఈ దేవ కళాకారులు జీవించిరి. ఆ తదుపరి రాజపోషణ లేక ఈ కళాకారులు కనుమరుగు అయినారు. ఆనాటి కళాకారులెవ్వరూ ఈనాడు లేరు. వీరినె దేవదాసీలందురు.

క్రీ.శ.17వ శతాబ్దంలో ఈ దేవదాసీలు వారి వారి నృత్య ప్రదర్శనలను పెద్దాపురం సంస్థానం వారి హవేళీలో యిచ్చిరి. వీరికి కానుకగా ఒక వరహా లేక రెండు వరహాలు ఇవ్వబడేవి. ఒక వరహాకి 4 రూపాయలు వచ్చేవి. బోగం మేళానికి వెళ్లి సొంత పాట, నృత్యం చేసి వినోదాన్ని అందించిన మేళం సభ్యులు తమలపాకుల దక్షిణలో వచ్చిన డబ్బుని పంచుకొనగా ఒక్కొక్కరికి ఒక రూపాయి నుండి రెండు రూపాయలు వచ్చేవి. మేళం చేసినందుకు ఒక్కొక్కరికి 3 రూ॥ లేదా 5 రూ॥ లను క్రీ.శ.18వ శతాబ్దంలో యిచ్చెడివారు. క్రీ.శ.19వ శతాబ్దంలో వీరికి 10 రూ॥లు వచ్చేవి. ఆర్థిక పరంగా పొందిన లాభంలేదు. సంసారపరంగా, సంఘ పరంగా కోల్పోయినది అపారం. కొంతమంది ఖవ్వాలి పేరుతో హైదరాబాదు నవాబు గార్ని ఆశ్రయించినారు. ఆనాటి ప్రభువులకు, జమిందార్లకు ఇదొక్కటే వినోదం. వేరే వినోదం వారికి అందుబాటులో లేదు. జమిందారులు వీరిని పోషించిరి. కానీ దేవదాసీలుగా ఉండిన ఏ ఒక్క ఇంటిపేరుకి, ఇంటికి సెంటు భూమి కూడా దానం ఇవ్వబడలేదు. శరీరకష్టాన్ని జీవితాన్ని పండించుకొని ఆనాటి దేవదాసీలు బ్రతికారు. వీరి బ్రతుకులు వినోదాన్ని పంచి ఇవ్వడం వరకే.

ముగ్గురు రాజుల పాలన అనంతరం శ్రీ రాజావత్సవాయ సూర్యనారాయణ జగపతి రాజు గారి పాలనలో ఈ వినోదం అధికంగా పెరిగినది. పెద్దాపురం అంటే వినోదాల పంట. ఎలాంటి వినోదమయినా దొరుకుతుంది అనే అభిప్రాయం ఏర్పడినది. ఈ సూర్యన్నారాయణ జగపతి రాజు గారు అత్యంత విలాసవంతులుగా జీవించిరి. రాజులు, రాజపాలన అంతరించిన తర్వాత ఈ కళకు పోషణలేదు. నృత్య'స్త్రీ'లు జమిందారులను ఆశ్రయించారు. జమిందారుల పోషణలో జీవితాలు గడిచాయి. ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. సంసార జీవనానికి దూరంగా ఉండిన ఆంగ్ల ప్రభుత్వ అధికారులు వారి వారి అవసరాలకు ఈ దేవదాసీలను చేరదీసారు. సంఘం చేతిలో, మానవ అవసరాలు తీర్చే బ్రతుకు ఎదురయ్యే సరికి ఈ దేవదాసీలు ఊరు వదిలి దూరంగా పారిపోయి కులాన్ని, మతాన్ని విడిచివేసి శుభ్రమయిన జీవితాలలో స్థిరపడిపోయారు. ఆ తదుపరి రంగసానుల పేరుతో బోగం మేళాలు వచ్చాయి. గుంపుగా వెళ్ళి పాటలు పాడి, నృత్యం చేసి కార్యక్రమం ముగిసాక సందర్శణ చూడటానికి వచ్చిన వారి అందరి చేతుల్లోను రెండు తమలపాకు ఆకులు పెట్టెడివారు. తమలపాకులను తీసుకొని తమకు

తోచిన కానుకను ధనం రూపంలో పళ్ళెంలో పెట్టేవారు. ఆ విధంగా వసూలైన ధనాన్ని ఆ బోగం మేళంలోని వారందరూ పంచుకొనెడివారు. అయితే ఈ 'స్త్రీ' లకు వివాహం, భర్త, సంసారం ఉండేవికావు. ఆ తదుపరి వీళ్ళు కూడా ఆ వృత్తిని విడిచి ఇతరదారుల్లో స్థిరపడి గౌరవంగా బ్రతుకుతున్నారు. ఆ తదుపరి ఇతర ప్రాంతాల నుండి ఇక్కడికి వలస వచ్చిన భిన్నజాతుల యువతులు భిన్న జీవితాలు ప్రారంభించారు. రాజులు, జమిందారులతో దేవదాసీ వ్యవస్థ పోయి, ప్రజాస్వామ్య వ్యవస్థ బలంగా నాటుకొన్నది.

## 19.తొమ్మిది మూరల సాయిబు

క్రీ.శ.1758-1760 మధ్యకాలంలో తురుష్కులు హైదరాబాద్ నగరము నుండి నవాబు గారి సేవకులుగా పెద్దాపురం వచ్చిరి. ఆ విధంగా వచ్చిన తురుష్కులలో ఒక యువకుడు ఉండేవాడు. అతని పేరు మదీనా పాశ్చా (నగ్వజ్ ఆలీబాబా) అతని ఎత్తు 9మూరలు. ఇతడిని తొమ్మిదిమూరల సాయిబ్ అని పిలిచెడివారు. 1760 తదుపరి శ్రీ విద్వత్ తిమ్మజగపతి రాజు గారి పాలన ప్రారంభమయినపుడు ఈ తొమ్మిది మూరల సాయిబు తిమ్మ జగపతి గారి సేవకుడిగా ప్రవేశించెను. ఇతడు జన్మతా తురుష్కుడు అయివుండి హిందువుల పట్ల అత్యంత స్నేహపాత్రుడై ఉండేవాడు. దైవదత్తమైన వాక్‌శక్తి ఈ సాయిబు గారికి ఉండేది. ఇతడిని ఒక సేవకుడిగా కాకుండా భగవత్ స్వరూపుడిగా చూచేవారు. ఇతడు పలికిన మాటలు నిజమయ్యేవి. క్రొత్తగా వివాహం చేసుకొన్న దంపతులు ఇతడి ఆశీర్వాదం తీసుకొనెడివారు. ఇతనిని దైవశక్తి గల వ్యక్తిగా చూచెడివారు. పెద్దాపురం శ్రీ వత్సవాయ వంశస్థులకు స్నేహ పాత్రుడిగానూ, పెద్దాపురం ప్రజలకు ఒక ఆధ్యాత్మిక గురువుగాను జీవించి, జాతి మత కుల విభేదనలు లేకుండా అందరి హృదయాలలో గౌరవమైన స్థానం సంపాదించుకొనిన ఈ తొమ్మిదిమూరల సాయిబుగారు కాలంచేసిరి. ఈ తొమ్మిది మూరల సాయిబు గారు రాత్రి సమయములలో నిదురించుచుండగా వారి చేతి ఖడ్గము గాలిలో విహరిస్తూ కోటను కాపలా కాయడం ఆనాటి ప్రజలు చూచిరి. ఇది ఒక అద్భుతం. వారి భౌతిక దేహాన్ని కోట స్థలంలో సమాధి చేసి, ఆనాటి నుండి ప్రతీ సంవత్సరము ఆయన గోరీ (సమాధి) వద్ద ఉరుస్ కార్యక్రమాలను అత్యంత వైభవంగా జరిపించుదురు. ఉత్సవానికి ఎందరో హిందువులు, ముస్లింలు ఎంతో దూరం నుంచి వచ్చి సాయిబు గారికి కానుకలు సమర్పించుకొందురు. ఇది నేటికీ జరుగుచున్న ఉత్సవం.

## 20.పెద్దాపురం సంస్థానాధీశులు జయించిన యుద్ధముల పేర్లు.

క్రీ.శ.16వ శతాబ్దములో పెద్దాపాత్రునిచే నిర్మించబడిన కోటని జయించి ఆక్రమించుట. ఎఅజెర్లవాక యుద్ధ విజయము చతుర్భుజ తిమ్మ జగపతి గారి వలన బిక్కవోలు యుద్ధ విజయము. తిరుపతి వద్ద నరేంద్ర సుతుడిని జయించుట. అమ్మయ్యగట్టు పోరు విజయము, లంపకలోవ విజయము, శరభరాజుని జయించుట, పర్లాకోటని సాధించుట. విశ్వంబర దేవున్ని జయించుట నరహరి దేవున్ని జయించుట, మొదుకోటని పడగొట్టుట, తురగరాజుని జయించుట, జాఫరు ఆలీఖాన్‌ని జయించుట. (నోట్: పరిశోధనలో లభించిన వివరాలు మాత్రమే ఇవ్వడమయినది).

పెద్దాపుర సంస్థానాధిపతులకు సొంత నాణెములు లేవు. వీరి కాలంలో వరహ, మాడా, టంకము, దరణము, రూక, డబ్బు, దుగ్గాని, కాణి, కాసు, వావబడేవి. వరహ పై జగన్నాధ దేవాలయం ముద్ర ఉండేది. ఇది చాళుక్యుల, చోళుల కాలం నుండి ఉండినది.

## 21.మొత్తం పరిపాలన గ్రామాలు

ఆంగ్లేయులు పెద్దాపుర సంస్థానాన్ని స్వాధీనం చేసుకొనుటకు పూర్వం పెద్దాపుర సంస్థానం వారి ఆధీనంలో 444 గ్రామములు ఉండెడివి. శ్రీ విద్వత్ తిమ్మజగపతిరాజు గారి కుమారులు అయిన శ్రీరాయజగపతి రాజు కాలమున మొత్తం 409 గ్రామములు లెక్కలో ఉన్నవి. ఈ సంస్థానం ఆధీనంలో 18 పరిగణాలుండెడివి. ఒక్కొక్క పరిగణా నుండి సం॥కి సుమారు 34088 వరహాలు ఆదాయం ఉండేది. చిన్న పరిగణా నుండి 32498 వరహాలు ఆదాయం ఉండేది. వరహాలు రెండు రకాలు. 1) కరకు వరహ - దీనికి 4 రూపాయలు 2) పూల వరహా - దీనికి 3 రూపాయల 8 అణాలు. ఆంగ్లేయుల పాలనకు ముందర పెద్దాపురం సంస్థానం వారు ప్రతీ సంవత్సరము నైజాము వారికి 114283 వరహాలు (4,57,132 రూపాయలు) కప్పము చెల్లించెడివారు. ఆంగ్లేయుల ఆధీనం తరువాత సం॥కి 5,02,876 రూపాయల కప్పము చెల్లించుటకు మచిలీపట్టణంలో విండిదొర ముఖ్య అధికారిగా ఉన్న సమయంలో నిర్ణయించబడినది. కరవు కాటకాల వలన ఆదాయం అధికంగా తగ్గిపోయి సంస్థానం యొక్క బాకీ పెరిగిపోయినది. క్రీ.శ.1778లో సంస్థానాధిపతులను చెన్నపట్నం (మద్రాసు) పిలిచి సెటిల్‌మెంట్ చేసి సం॥కి రూ.5,90,494 కప్పము చెల్లించు విధంగా ఆంగ్లేయ ప్రభుత్వం నిర్ణయించినది. క్రీ.శ.1791లో వచ్చిన భయంకర క్షామంతో సంస్థానం పూర్తిగా దివాలా దిశగా నడిచినది.

పెద్దాపురం సంస్థాన చరిత్ర అనేది నా పరిశోధనాత్మక వ్యాసం. ఈ వ్యాస రచనకు నాకు కొన్ని విషయాలను తెలియచేసిన శ్రీ రాజా వత్సవాయ అచ్యుత రామ జగపతిరాజు గారికి నా కృతజ్ఞతలు.

- పి.గిరిరాజు సిద్ధాంతి

## శ్రీ రాజావత్సవాయ వారి వంశం

శ్రీ పోతరాజు గారు
↓
శ్రీ నరసింహ రాజు గారు
↓
- మనుమ పోతురాజు గారు
- మాచరాజు గారు
  ↓
  ఎఱపోతరాజు గారు
  ↓
  రామరాజు గారు
  ↓
  తెలుగురాయుడు గారు
  ↓
  తిరుమల రాజు గారు
  ↓
  నాగరాజు గారు
  ↓
  తిప్పరాజు గారు
  ↓
  - (అమ్మప్ప భార్య వలన)
    ↓
    సింగరాజు గారు
  - (మువ్వప్ప భార్య వలన)
    ↓
    జగ్గరాజు గారు
    ↓
    పేరరాజు గారు
    ↓
    - శ్రీ రాజా వత్సవాయ చతుర్భుజ తిమ్మరాజు గారు
      ↓
      - శ్రీ రాజవత్సవాయ రాయపరాజు గారు
      - శ్రీ గోపాలరాజు గారు
      - శ్రీ రామభద్ర రాజు గారు
    - శ్రీ రాజా వత్సవాయ చిన జగ్గరాజు గారు

## పెద్దాపురం కోటని జయించి శ్రీ వత్సవాయ వారి సంస్థానం స్థాపించిన శ్రీ చతుర్భుజ తిమ్మ మహారాజు జగపతి గారి కుమారులు

- శ్రీ రాయపరాజు
  - శ్రీ రాయపరాజు గారి సంతానంలోని వారు పెద్దాపురం సంస్థానం పాలించిరి.
- శ్రీ గోపాలరాజు
- శ్రీ రామభద్రరాజు

నోట్ :-

క్షత్రియ వంశములలో పెద్దకుమారునికి రాజ్యము యిచ్చి, చిన్న కుమారునికి ముఖార్వగా ఒక ఊరు లేదా గ్రామము యిచ్చెడి ఆచారము కలదు. పెద్దాపురం సంస్థానానికి జ్యేష్ట జ్ఞాతులకు శ్రీ గోపాలరాజు గారు. ఈ జ్యేష్ఠ జ్ఞాతుల సంస్థాన హక్కుదారులుగా బుచ్చి బంగారయమ్మ దేవి గారి మరణం తదుపరి అప్పగించడమైనది.

## శ్రీ రాజావత్సవాయ బుచ్చి సీతయమ్మాదేవి మహారాణీ బహద్దూర్ గారి వంశవృక్షం

దత్తుడు శ్రీ రాజావత్సవాయ వెంకట జగపతి రాజు బహద్దూర్
↓
శ్రీ రాజా వత్సవాయ సీతారామ జగపతి

- శ్రీ వెంకట జగపతి
  - శ్రీ చిన సీతారామ జగపతి
    - శ్రీ రామవెంకట అప్పల నరసింహ జగపతి
      - శ్రీ రాజశేఖర జగపతిరాజు
    - శ్రీ సూర్యనారాయణ జగపతి
      - శ్రీ సుబ్రహ్మణ్య జగపతిరాజు
    - శ్రీ వెంకటరామ జగపతి
    - శ్రీ లక్ష్మినరసింహ జగపతి (శ్రీ చిరంజీవిరాజు)
    - శ్రీ శివప్రసాద్ జగపతి
      - శ్రీ రామభద్రరాజు (దిలీప్‌రాజు)
      - శ్రీ సీతారామమూర్తి రాజు (ప్రదీప్‌రాజు)
    - శ్రీ కృష్ణ జగపతిరాజు
      - శ్రీ సీతారామరాజు (చరణ్‌రాజు)
    - శ్రీసత్యనారాయణ జగపతిరాజు
      - శ్రీ విష్ణువర్ధన జగపతిరాజు
- శ్రీ అప్పల నరసింహ జగపతి
- శ్రీ వెంకట సూర్యనారాయణ జగపతి
  - పెద సీతారామ జగపతి
    - శ్రీవెంకట సూర్యనారాయణ జగపతి
      - శ్రీకృష్ణ జగపతి
        - హర్ష జగపతి రాజు
  - శ్రీ జోగి జగన్నాధ జగపతి
  - శ్రీ వెంకట సీతారామ జగపతి
    - శ్రీ వెంకట సూర్యనారాయణ జగపతి
      - శ్రీ సీతారామ జగపతిరాజు (సతీష్‌రాజు)
  - శ్రీ అచ్యుతరామ జగపతి
    - శ్రీవెంకట సూర్యనారాయణ జగపతి(శ్రీబాబు)
      - శ్రీ రాజేంద్ర ప్రసాద్ జగపతి

## శ్రీ రాజావత్సవాయ బుచ్చి బంగారయమ్మ దేవి మహారాణీ బహద్దూర్ గారి (దత్తుడు) అభిమానపుత్రుడు, భీమవరపుకోట శ్రీ రాజావత్సవాయ జగన్నాధ జగపతిరాజు గారి ద్వితీయ పుత్రుడు శ్రీ రాజా వత్సవాయ సుదర్శన జగపతిరాజు బహద్దూర్ గారు

- శ్రీ రాజావత్సవాయ జగన్నాధ జగపతిరాజు
  - శ్రీ సుదర్శనరాజు జగపతి
    - శ్రీ జగన్నాధ జగపతి వీరి కుమారుడు 16వ యేట మరణం తునిలోని శ్రీ సూరపురాజు గారి కొడుకు (శ్రీ రవిబాబు) శ్రీ రాజా సూర్యనారాయణ జగపతి గారిని దత్తత చేసుకొనిరి
      - శ్రీ విష్ణు జగపతి రాజు గారు
- శ్రీ రాజావత్సవాయ నారాయణ జగపతిరాజు
  - శ్రీ సూర్యనారాయణ జగపతి
    - శ్రీ సూర్యనారాయణ జగపతిరాజు గారు
      - శ్రీ రాజావత్సవాయ సూర్యనారాయణ జగపతిరాజు గారు (శ్రీ సూరిబాబురాజుగారు) పెద్దాపురం మున్సిపల్ చైర్మన్
        - శ్రీ సూర్యనారాయణ జగపతి (దినేష్‌రాజు)
      - శ్రీ వరహానరసింహా జగపతి
      - శ్రీకృష్ణ జగపతిరాజు
    - శ్రీరామ జగపతి
      - శ్రీ సత్యనారాయణ జగపతి
        - శ్రీహర్ష జగపతిరాజు
        - శ్రీఆనంద జగపతిరాజు
- శ్రీ బులిశెట్టి రాజు

## శ్రీ రాజావత్సవాయ గోపాలరాజు గారి వంశవృక్షం

- శ్రీ సూరపురాజు (వీరు సూరమాంబదేవి గారి వలన హత్యచేయబడినవారు)
- శ్రీ సీతారామరాజు గారు
  - శ్రీ సూరపురాజు గారు
    - శ్రీ జోగిరాజు గారు
      - శ్రీ సూరపు రాజు గారు
        - శ్రీ జోగి రాజు గారు
        - శ్రీ జగన్నాధ జగపతి రాజు గారు
          - శ్రీ సూర్యనారాయణ జగపతి రాజు గారు పెద్దాపురం సంస్థాన చివరి పాలకులు
          - శ్రీ సుదర్శన రాజు గారు వీరిని బుచ్చి బంగారయమ్మ దేవి గారు పెంచుకొనిరి
        - శ్రీ వెంకట జగపతి రాజు గారు
        - శ్రీ గోపాలరాజు గారు
      - శ్రీ బలభద్ర జగన్నాధరాజు గారు
  - శ్రీ వెంకటపతిరాజు గారు
  - శ్రీ జగ్గరాజు గారు
- శ్రీ రామచంద్రరాజు గారు (సంతానం లేదు)

## శ్రీ రాజావత్సవాయ జగపతి రాజులు ఏర్పాటు చేసిన సత్రముల వివరాలు

| వ.నెం. | సత్రము పేరు | ఏర్పాటు చేసిన వారు | కాలం |
|---|---|---|---|
| 1. | పెద్దాపురంలోని అన్నదాన సత్రం | శ్రీ రాజా వత్సవాయ బుచ్చిసీతాయమ్మ దేవి మహారాణి బహద్దూర్ గారు | 18వ శతాబ్ధం |
| 2. | కత్తిపూడిలోని అన్నదాన సత్రం | శ్రీ రాజా వత్సవాయ బుచ్చిసీతాయమ్మ దేవి మహారాణి బహద్దూర్ గారు | 18వ శతాబ్ధం |
| 3. | గొల్లల మామిడాడలో సత్రం | శ్రీ రాజా వత్సవాయ జగన్నాధరాజు బహద్దూర్ గారు | 18వ శతాబ్ధం |
| 4. | కాశీలో సత్రం | శ్రీ రాజా వత్సవాయ జగన్నాధరాజు బహద్దూర్ గారు | 18వ శతాబ్ధం |
| 5. | రాజమండ్రిలో సత్రం | శ్రీ రాజా వత్సవాయ జగన్నాధరాజు బహద్దూర్ గారు | 18వ శతాబ్ధం |
| 6. | తునిలో సత్రం | శ్రీ రాజా వత్సవాయ వెంకట సింహాద్రి జగపతిరాజు బహద్దూర్ గారు | 18వ శతాబ్ధం |
| 7. | వెదురుపాకలో సత్రం | శ్రీ రాజా వత్సవాయ రామజగపతిరాజు గారు | 19వ శతాబ్ధం |
| 8. | కట్టమూరు సత్రం | శ్రీ రాజావత్సవాయ రాఘవరాజు జపగతి బహద్దూర్ గారు | 19వ శతాబ్ధం |

నోట్ :-

నాకు పరిశోధనలో లభించిన పత్రముల వివరములను మాత్రమే వ్రాయడం జరిగింది. – రచయిత.

## శ్రీ రాజావత్సవాయ వారు అందించిన సరస్వతీ వెల్లువలు

| వ.నెం. | గ్రంధం పేరు | రచయిత | ఆదరించిన రాజు గారి నామం |
|---|---|---|---|
| 1. | శేష ధర్మములు | శ్రీ వేణురుపల్లి విశ్వనాధకవి | శ్రీ రాజా వత్సవాయ చతుర్భుజ తిమ్మరాజు బహద్దూర్ గారు |
| 2. | హరిభక్త శుభోదయం | శ్రీ వేణురుపల్లి విశ్వనాధకవి | శ్రీ రాయ జగపతి బహద్దూర్ గారు |
| 3. | ద్రౌపదీ పరిణయం | శ్రీ ఏనుగు లక్ష్మణదేవి | శ్రీ రాజా వత్సవాయ సార్వభౌమ తిమ్మ జగపతి బహద్దూర్ గారు |
| 4. | కిరాజార్జునీయం | శ్రీ ఏనుగు లక్ష్మణదేవి | శ్రీ రాజా వత్సవాయ బలభద్ర జగపతి రాజు గారు |
| 5. | ధ్రువ చక్రం | శ్రీ ఏనుగు లక్ష్మణదేవి | శ్రీ రాజా వత్సవాయ బహద్దూర్ గారు, జగన్నాధ జగపతి రాజు గారు |
| 6. | తుల్య మహత్యం | శ్రీ ఏనుగు లక్ష్మణదేవి | శ్రీ రాజా వత్సవాయ బహద్దూర్ గారు, జగన్నాధ జగపతి రాజు గారు |
| 7. | చిత్రచమత్కారమంజలి | శ్రీ అణిమల్ల వెంకటశాస్త్రి | శ్రీ రాజా వత్సవాయ జగపతిరాజు బహద్దూర్ గారు, |
| 8. | రామవిలాసం | శ్రీ ఏనుగు లక్ష్మణకవి | శ్రీ రాజా వత్సవాయ గోపరాజు జగపతి గారు, |
| 9. | కువలయమోదం (సంస్కృతం) | శ్రీ చావలిరామ శాస్త్రి | శ్రీ రాజా వత్సవాయ వెంకట సింహాద్రి జగపతి రాజు గారు |
| 10. | జగత్పతి సుభాషితం | శ్రీ హోతా వెంకటకృష్ణ కవి | శ్రీ రాజా వత్సవాయ వెంకట సింహాద్రి జగపతి రాజు గారు |
| 11. | ప్రభావతీ ప్రద్యుమ్నము (నాటకం) | శ్రీ హోతా వెంకటకృష్ణ కవి | శ్రీ రాజా వత్సవాయ వెంకట సింహాద్రి జగపతి రాజు గారు |

నోట్ :-

నాకు పరిశోధనలో లభించిన వాటి వివరములను మాత్రమే యిక్కడ పేర్కొనడం జరిగింది. – రచయిత.

## శ్రీ రాజా వత్సవాయ వారు దానమిచ్చిన అగ్రహారములు

| | | | |
|---|---|---|---|
| 1. | అంబికా అగ్రహారము | శ్రీ రాజా వత్సవాయ చతుర్భుజ తిమ్మరాజు బహద్దూర్ గారు | 16వ శతాబ్దం |
| 2. | ఆంద్రండి అగ్రహారము | శ్రీ రామ జగపతి బహద్దూర్ గారు | 17వ శతాబ్దం |
| 3. | చిఋపపూడి అగ్రహారము | శ్రీ జగపతిరాజు బహద్దూర్ గారు | 18వ శతాబ్దం |
| 4. | వ్యాఘ్నేశ్వరం అగ్రహారము | శ్రీ రాఘవరాజు బహద్దూర్ గారు | 18వ శతాబ్దం |
| 5. | మాచవరం అగ్రహారము | శ్రీ తిమ్మ జగపతి మహారాజు బహద్దూర్ గారు | 18వ శతాబ్దం |
| 6. | రావిపాడు అగ్రహారము | శ్రీ తిమ్మ జగపతి మహారాజు బహద్దూర్ గారు | 18వ శతాబ్దం |
| 7. | గున్నేపల్లి అగ్రహారము | శ్రీ తిమ్మ జగపతి మహారాజు బహద్దూర్ గారు | 18వ శతాబ్దం |
| 8. | ఈదరపల్లి అగ్రహారము | శ్రీ తిమ్మ జగపతి మహారాజు బహద్దూర్ గారు | 18వ శతాబ్దం |
| 9. | ముంగండ అగ్రహారము | శ్రీ తిమ్మ జగపతి మహారాజు బహద్దూర్ గారు | 18వ శతాబ్దం |
| 10. | వక్కలంక అగ్రహారము | శ్రీ తిమ్మ జగపతి మహారాజు బహద్దూర్ గారు | 18వ శతాబ్దం |
| 11. | నందంపూడి అగ్రహారము | శ్రీ తిమ్మ జగపతి మహారాజు బహద్దూర్ గారు | 18వ శతాబ్దం |
| 12. | కాఋపల్లి అగ్రహారము | శ్రీ తిమ్మ జగపతి మహారాజు బహద్దూర్ గారు | 18వ శతాబ్దం |
| 13. | సెట్టిపల్లి అగ్రహారము | శ్రీ తిమ్మ జగపతి మహారాజు బహద్దూర్ గారు | 18వ శతాబ్దం |
| 14. | ఊడిమూడి అగ్రహారము | శ్రీ తిమ్మ జగపతి మహారాజు బహద్దూర్ గారు | 18వ శతాబ్దం |
| 15. | పాకుర్రు అగ్రహారము | శ్రీ లక్ష్మీ నరసయమ్మ దేవి గారు | 19వ శతాబ్దం |
| 16. | అచ్యుతాపురం అగ్రహారము | శ్రీ జగన్నాధ జగపతిరాజు బహద్దూర్ గారు | 19వ శతాబ్దం |

నోట్ :-

నాకు పరిశోధనలో లభించిన వాటి వివరములను మాత్రమే యిక్కడ పేర్కొనడం జరిగింది. – రచయిత.

## పెద్దాపురం సంస్థానాధీశులు నిర్మించిన దేవాలయాల పట్టిక

| నెం. | ఆలయం పేరు | నిర్మాణ స్థలం | నిర్మాత |
|---|---|---|---|
| 1. | శ్రీ నరసింహస్వామి ఆలయం | పెద్దాపురం | శ్రీ రాజా వత్సవాయ చతుర్భుజ తిమ్మరాజు బహద్దూర్ గారు |
| 2. | శ్రీ జనార్ధన స్వామి ఆలయం | ధవళగిరి | శ్రీ రాజా వత్సవాయ చతుర్భుజ తిమ్మరాజు బహద్దూర్ గారు |
| 3. | శ్రీ విఘ్నేశ్వరాలయం | వ్యాఘ్నేశ్వరం | శ్రీ రాజా వత్సవాయ జగన్నాధరాజు గారు |
| 4. | శ్రీ రామాలయం | కట్టమూరు | శ్రీ రాజా వత్సవాయ రాయపరాజు గారు |
| 5. | శ్రీ ధర్మవర శివాలయం | ధర్మవరం | శ్రీ రాజా వత్సవాయ పాపయరాజు గారు |
| 6. | శ్రీ లింగేశ్వరాలయ మంటపములు | బిక్కవోలు | శ్రీ కస్తూరి రంగరాజు గారు |
| 7. | శ్రీ నృసింహస్వామి వారి ప్రసాదము | పుట్టకొండ | శ్రీ కస్తూరి రంగరాజు గారు |
| 8. | శ్రీ వెంకటేశ్వరాలయం | పెద్దాడ | శ్రీ కస్తూరి రంగరాజు గారు |
| 9. | శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం | తుని | శ్రీ రాజా వత్సవాయ, శ్రీ జోగిరాజు జగపతిరాజు గారు |
| 10. | శ్రీ మదన గోపాలస్వామి కోవెల | మెడేకుర్రు | శ్రీ రాజా వత్సవాయ వెంకటపతి జగపతి గారు |

నోట్ :-

నాకు పరిశోధనలో లభించిన వాటి వివరములను మాత్రమే యిక్కడ పేర్కొనడం జరిగింది. – రచయిత.

## శ్రీ రాజా వత్సవాయ జగపతి రాజులు త్రవ్వించి ఏర్పాటు చేసిన చెరువులు

| నెం. | చెరువు పేరు | నిర్మించినవారు | స్థలం |
|---|---|---|---|
| 1. | తిమ్మరాజు చెరువు | శ్రీ రాజా వత్సవాయ చతుర్భుజ తిమ్మరాజు బహద్దూర్ గారు | బిక్కవోలు |
| 2. | రాయపురాజు చెరువు | శ్రీ రాజా వత్సవాయ చతుర్భుజ తిమ్మరాజు బహద్దూర్ గారు | కాపవరము |
| 3. | లింగాల చెరువు | శ్రీ రాజా వత్సవాయ కస్తూరి రంగ జగపతిరాజు గారు | బిక్కవోలు |
| 4. | తిరుపతిరాజు చెరువు | శ్రీ రాజా వత్సవాయ తిరుపతి జగపతి రాజు గారు | పెద్దాపురం |
| 5. | కాండ్రేగుల చెరువు | శ్రీ రాజా వత్సవాయ జగపతి రాజు గారు | కాండ్రేగుల |
| 6. | తిమ్మరాజు చెరువు | శ్రీ రాజా వత్సవాయ తిమ్మ జగపతి రాజు గారు | లింగంపర్తి |
| 7. | జగన్నాధ సాగరం | శ్రీ రాజా వత్సవాయ శ్రీ సూర్యనారాయణ జగపతి బహద్దూర్ గారు | కొలమేరు |
| 8. | గోపాలపురపు చెరువు | శ్రీ రాజా వత్సవాయ, శ్రీ సూరపురాజు జగపతి గారు | గోపాలపురం |
| 9. | రాగమ్మ చెరువు | శ్రీ రాజా వత్సవాయ రాఘమ్మదేవి మహారాణి గారు | రాగంపేట |

నోట్ :-

నాకు పరిశోధనలో లభించిన వాటి వివరములను మాత్రమే యిక్కడ పేర్కొనడం జరిగింది. – రచయిత.

శుభం